



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 18 మార్చి 2026

పేజీలు 15


## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే

# చర్యలు తప్పవు

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక

కనగానపల్లి మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే సునీత ఆకస్మిక తనిఖీలు

05

## ముగిసిన మున్సిపల్ పాలకవర్గం గడువు

ఆఖరి సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సన్మానించిన కౌన్సిలర్లు, అధికారులు



## రైతుల సంక్షేమమే

# ప్రభుత్వ లక్ష్యం



వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతాంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండలపరిధిలోని బాల సముద్రం గ్రామం గోవిందువారిపల్లి లో మంగళవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.



### రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

### మనఊరు-మన నీరు..అందరి బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

తనకల్లు, మేజర్ న్యూస్: గ్రామంలో ఇంటింటికీ వెళ్లి రైతు కుటుంబాలను పలకరించి ఎమ్మెల్యే పలకరించి, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం అమలుపై ఆరా తీయడంతో పాటు మూడోసారి అన్నదాత సుఖీభవ నిధులు మీ ఖాతాలలో జమ అయ్యాయా లేదా అని రైతులను అడిగి ఎమ్మెల్యే కందికుంట తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ

మిగతా 3లో



## గుంతకల్లు రైల్వే డివిజన్‌లో జీఎం భద్రతా తనిఖీ పర్యటన !

గుంతకల్లు రైల్వే మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ గుంతకల్లు డివిజన్ లో భద్రతా తనిఖీ పర్యటన నిమిత్తం విచ్చేశారు. గుంతకల్లు డివిజన్లోని గుంతకల్లు–బళ్లారి (అప్ లైన్) సెక్షన్లో ఆయన మంగళవారం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాతో కలిసి భద్రతా తనిఖీలు నిర్వహించారు. గుంతకల్లు నుండి ప్రత్యేక రైలులో రియర్ విండో తనిఖీని ప్రారంభించి ఆ సెక్షన్ లోని రైల్వే ట్రాక్‌లు, వంపులు,లెవెల్ క్రాసింగ్‌లు,సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనల భద్రతా అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులతో భద్రతా అంశాలపై చర్చించారు.సెక్షన్ లో రైళ్ళనిర్వాహణ, రద్దీ, ట్రాక్ సాంద్రత గురించి ఆరా తీసి, రైళ్ల నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి చర్చించారు.రైల్వే ట్రాక్ ను నిర్వహణ పనుల కోసం చేపట్టే ముందు, నిర్వహణ సమయంలో రైళ్ల సమయపాలనను పాటించేలా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్, సిగ్నల్స్,ఆపరేషన్స్ విభాగాలు సమన్వయం ఏర్పర్చుకొని ముందస్తు ప్రణాళికను రూపొందించాలని ఆయన గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌ను ఆదేశించారు. ఈ తనిఖీలో అధికారులు ఆ సెక్షన్‌లోని కీలకమైన, సున్నితమైన ప్రాంతాలపై, అలాగే ట్రాక్‌ను పటిష్టం చేయడానికి, సెక్షనల్ వేగాన్ని పెంచడానికి అందుబాటులో ఉన్న ప్రణాళికలపై జనరల్ మేనేజర్‌కు వివరించారు. రైళ్ళనిర్వాహణలో మరింత అప్రమత్తంగా ఉండాలని, భద్రతకు

మిగతా 2లో

## ఆసుపత్రిలో

# అపచారం



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఉన్న ఏకైక ఆసుపత్రి నిత్యం కొట్లాటలకు ఘర్షణలకు నిలయంగా మారుతుంది. మంగళవారం ఉదయం జిల్లాలోని బుక్కరాయ సముద్రం మండలం కొర్రపాడు కు చెందిన కుటుంబ సభ్యులు ఏకంగా చెప్పులు కట్టలతో ఘర్షణకు దిగారు.

02

- చెప్పులతో కట్టెలతో కొట్టుకున్న కుటుంబ సభ్యులు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- భయభ్రాంతులకు గురైన రోగులు
- కనీసం పత్తా లేని అధికార యంత్రాంగం

అనంతపురం, మేజర్ న్యూస్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి ఘర్షణ వాతావరణం రోజుకు కొనసాగుతోంది. కనీస బాధ్యతలను కూడా నిర్వర్తించ లేని దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనిపిస్తోంది. కేవలం తమ హోదాను పలుకుబడిని ప్రోటోకాల్ పాటించేందుకు పక్కన తమ క్యాడర్లను తగిలించుకుంటున్న అధికారులు ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన వ్యవహారాలకు కనీస చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు అత్యంత దౌర్భాగ్యంగా తయారవుతుంది. స్థానికంగా ఉంటూ విధులు నిర్వహించాల్సిన ఆర్ ఎం ఓ ఆసుపత్రిలో కేవలం తమ జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీ సిబ్బందిని వెంట వేసుకుని తన అధికార దర్పాన్ని చలాయిస్తున్నారే తప్ప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారాలలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. సాధారణంగా జరిగే ఏ విషయమైనా బాధ్యతతో వ్యవహరించాల్సిన అధికార

## కూటమి ప్రభుత్వంలోనే

# ముస్లిం మైనార్టీల సంక్షేమం

- పేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె పల్లె ఉమా జ్ఞాపకార్థంగా బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

08



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

## భూముల కేటాయింపుపై జాయింట్ కలెక్టర్ సమీక్ష..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన వనరుల స్థాపన కోసం ఏపీఐఐసీ, నెడ్ క్యాంప్ సంస్థలకు కేటాయించిన భూముల పురోగతిపై జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష నిర్వహించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా భూముల అప్పగింత ప్రక్రియను పూర్తి చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. భూసేకరణలో ఉన్న అడ్డంకులను తొలగించి, సరిహద్దుల గుర్తింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీఐఐసీ, నెడ్ క్యాంప్ ప్రతినిధులు రెవెన్యూ విభాగంతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. భూముల వినియోగంపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, పారిశ్రామిక పురోగతికి ఎటువంటి జపం జరగకూడదని జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

## గుంతకల్లు రైల్వే డివిజన్‌లో
# జీఎం భద్రతా తనిఖీ పర్యటన !

▸▸ మొదటి పేజీ తరువాయి

అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను/సిబ్బందిని ఆదేశించారు. వేగపరిమితులను నిశితంగా పర్యవేక్షిస్తూ రైళ్ల సమయానుసా రంగా, సజావుగా తిరిగేలా చూడాలని కూడా ఆయన అధికారులకు సూచించారు. ఈ తనిఖీ పర్యటనలో పలువురు జోనల్, డివిజనల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో అపచారం

▸▸ మొదటి పేజీ తరువాయి



యంత్రాంగం కళ్ళు మూసుకొని వ్యవహరి స్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి ప్రాంగణం ఘర్షణలకు నిలయంగా మారుతున్న వీరు మాత్రం అతిధులకు అతి మర్యాదలు చేసుకుంటూ కాలాన్ని గడిపేస్తున్నారు. ప్రతినెల సెక్యూరిటీ కి 25 లక్షలు ధారా దత్తం పోస్తున్నారే తప్ప ఇలాంటి దౌర్భాగ్యమైన వ్యవహారాలతో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆసుపత్రి పరువు గంగాపాలు అవుతోంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా అని చెప్పుకోవడమే తప్ప కనీస చర్యలు లేకపోవడంతో పరిస్థితి దిగజారి పోయిందంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ తీరును మార్చుకోవాలని హెచ్చరిస్తున్నారు.

## బెలుగుప్ప మండలంలో
## రైతన్న మీకోసం కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ తెలిపారు. ఈ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపిన పంచ సూత్రాలు అనగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు ధర, ప్రకృతి వ్యవసాయం వంటివి రైతులకు వివరించడం జరుగుతోందన్నారు. అలాగే రాబోయే ఖరీఫ్ సీజన్ నందు వర్ష బావ పరిస్థితులు ఉన్నందున రైతులు పంట సాగు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రాఫ్ట్ ప్రూఫ్ రింగ్ మోడల్ వంటి పద్ధతులు యొక్క ఉపయోగాలు రైతులకు వివరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల వ్యవసాయ సిబ్బంది నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ దేవాలయంలో
## మాస శివరాత్రి పూజలు





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో ప్రతి నెల మాస శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి మూల విరాట్ కు ఉదయం నుంచి అభిషేకలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి మంగళహారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదము అందించారు. అలాగే సాయంత్రం స్వామివారికి, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి భజన కార్యక్రమంలు నిర్వహించారు.

## గ్రామ పంచాయతీల సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై
# అవగాహన సదస్సు

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామపంచాయతీల సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ మారు తమ్మ ఆంజనేయులు, ఎంపీడీవో ధనంజయ ఆధ్వర్యంలో నిర్వహించగా, తల పరిధిలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సుల గ్రామ అభివృద్ధి, పారిశు ధ్యం తాగునీరు విద్య ఆరోగ్యం వంటి కీలక అంశాలపై వివరంగా చర్చించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ప్రజల భాగస్వామ్యాన్ని వెంబడించడంపై అధికారులు దృష్టిసాదించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామస్థాయిలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి ప్రజా ప్రతినిధి చురుకుగా పనిచేయాలని సూచించారు ఎంపిడిఓ మాట్లాడే



గ్రామంలో సమస్యలను గుర్తించి సమయానుకూలంగా పరిష్కరించే దిశగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు సుస్థిరాభివృద్ధి ప్రాముఖ్యతను లక్ష్యాలను వివరించి, గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్ళేందుకు సమిష్టిగా అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# నేటి పేయదూడలే... రేపటి పాడి పశువులుగా ఎదగాలి

### షేక్షానిపల్లిలో లేత దూడల ప్రదర్శన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నేటి పేయదూడలే రేపటి పాడి పశువులు అని, పశు పోషకులు పేయదూడులను యాజమాన్య పద్ధతులతో పోషిస్తే అవి పాడి పశువులుగా ఎదిగి పాల ఉత్పత్తి పెరగడంతో గ్రామంలో పాటు పాడి పశు వుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని పశు సంవర్ధక శాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఉమామహేశ్వర్, ఏ.డి పి. పెద్దన్న, డి ఎల్ డి ఏ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. మండలంలోని షేక్షాన్నిపల్లిలో మంగళవారం రాష్ట్రీయ గోకుల మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సమన్వయంతో ఉత్తమ జాతి, ఆరోగ్యకరమైన దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎన్. విజయ భాస్కర్ హాజరయ్యారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా పాడి పరిశ్రమను బలోపేతం చేయాలన్న సంకల్పంతో మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇలాంటి ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహాయ సంచాలకులు ఉమామహేశ్వర్ మాట్లాడుతూ ప్రదర్శనలో ఉంచిన ఉత్తమ యాజమాన్య పద్ధతులతో పెంచిన లేత దూడలను చూసిన మిగతా రైతులు పశు పోషణ పై అవగాహన పెంచుకుంటారని గుర్తు చేశారు. లేత దూడల పెంపకంలో పశుపోషకులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించాలని, దూడ పుట్టినప్పటినుంచి మూడు రోజులపాటు ముర్రుపాలు తాగించాలని, సాధ్యమైనంత వరకు లేత దూడల మరణాలు తగ్గించాలని తెలిపారు. ఏడి పి పెద్దన్న, డి ఎల్ డి ఏ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఆడ దూడల ఉత్పత్తి పథకంలో భాగంగా ఇటీవలే ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాలు జరిగినట్లు తెలిపారు. ఆధునికత జోడించి, సాంకేతిక పరిజ్ఞానంతో పేయదూడలతో పాటు పాడి పశువుల పోషణ, పెంపకంలో సక్రమమైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పశుపోషకుల జీవన స్థితిగతులు మెరుగుపడి గ్రామస్తుల ఆదాయం పెరుగుతుందని అవగాహన కల్పించారు. లింగ నిర్ధారిత వీర్యం ఉపయోగిస్తే పేయదుడలే పుడతాయని, లింగ నిర్ధారిత వీర్యం అన్ని పశువైద్యశాలలలో అందుబాటులో ఉన్నట్లు పశుపోషకులు, రైతులకు గుర్తు చేశారు. సుమారు 50మందికి పైగా పాశుపోషకులు తమ లేత దూడలను ప్రదర్శనకు తీసుకొచ్చారు. అందులో ఆరోగ్యకరమైన, ఐదు ఉత్తమ జాతి లేత దూడలను ఎంపిక చేసి వాటికి బహుమతులను ప్రధానం చేసి, వాటి పోషకులను సత్కరించి ప్రోత్సహించారు. మిగతా రైతులకు ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు నరేష్, పంచాయతీ అభవృద్ధి అధికారి రాఘవేంద్ర, పశు వైద్యాధికారి డాక్టర్ హరీష్, ఎల్ ఎస్ ఏ సిరాజుద్దీన్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పెద్ద ఎత్తున గ్రామ రైతులు, పశు పోషకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో...
# మంచినీటి చలివేంద్రం ఏర్పాటు

### ప్రారంభించిన డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్పంచ్ మోనాలిసా



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా తెలిపారు. వజ్రకరూరు మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో డి ఎల్ డి వో విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ మోనాలిసా, డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మల్లయ్యతో కలిసి మంచినీటి చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎల్ డి ఓ మాట్లాడుతూ వేసవి దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలివేంద్రం ద్వారా ప్రతిరోజు గ్రామ ప్రజలకు ఉచితంగా శు ద్ధమైన, చల్లని తాగునీరు అందుబాటులో ఉంటుందని గుర్తు చేశారు. ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులకు చలివేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. అనంతరం డి ఎల్ డి ఓ విజయలక్ష్మి అధికారులతో సమావేశం నిర్వహించి ఇంటి పన్నుల వసూళ్ల వేగం పెంచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



రైతన్నా మీకోసం ప్రచార పత్రాలు విడుదల చేస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

# ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించండి

### మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ విజయ భాస్కర్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎన్ విజయ భాస్కర్ తెలిపారు. మండలంలోని షేక్షాన్ని పల్లిలో మంగళవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ఉద్యాన సహాయకురాలు రాజేశ్వరి, పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ విజయ భాస్కర్ రైతన్నా మీకోసం ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఉద్యాన సహాయకురాలు రాజేశ్వరి మాట్లాడుతూ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల అమలు లో భాగంగా తమ ఖాతాలో డబ్బులు జమ కాని రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే జమ అయ్యేలా చర్యలు చేపడతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఉమామహేశ్వర్, ఏడి పి పెద్దన్న, డి ఎల్ డి ఏ డాక్టర్ వెంకటేష్, పశు వైద్యాధికారి హరీష్, ఎన్ నరేష్, రఘు రాములు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.






## రైతన్న మీకోసం కార్యక్రమంలో

# భాగంగా రైతులకు యూరియా పంపిణీ...

### కాలువ భరత్

గుమ్మగట్ట మేజర్ న్యూస్ : ఆత్మీయులైన అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాయదుర్గం శాసన సభ్యుల ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గుమ్మగట్ట మండలంలోని కోనాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన స్థానిక రైతుల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా కాలువ భరత్ టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రంలోని ప్రతి రైతు కష్టానికి ఫలితంగా వారితో కలిసి నడవాలని రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూలస్తంభం వ్యవసాయ రంగమేనని అన్నారు అన్నదాత సుఖీభవ కింద ప్రతి ఏట 20 వేల రూపాయలు చొప్పున అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిది రైతుల సంక్షేమ కూటమి ప్రభుత్వం ధ్యేయమని నియోజకవర్గ ప్రజలకు రైతుల ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అని కాలువ భరత్ మండల కన్వీనర్ కాలువ సన్నన్న పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు ప్రభుత్వం పూర్తి చేస్తుందని సమర్ధ నీటి నిర్వహణలో అన్ని ప్రాజెక్టులు నింపుతారని సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంట మార్పిడి పాటిస్తూ చిరుధాన్యాలను రాగులు జొన్నలు సజ్జలు కొర్రలు వంటి వాటికి మళ్లీ ప్రజల్లో డిమాండ్ ఏర్పడిందని చిరుధాన్యాల సాగు మరింత పెంచాలని ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి నేచర్ వ్యవసాయం పెద్ద ఎత్తున అందరూ చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా రైతులకు విన్నవించారు. అనంతరం అన్నదాత సుఖీభవ లబ్దిదారుల వద్దకు వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలను అందజేసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాల్వ సన్నన్న,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు,వీరాపురం సర్పంచ్ నాగరాజు,కుమార్ రెడ్డి,మల్లారెడ్డి, శ్రీరాములు, ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి చిన్నకృష్ణ, బిటిపి మూర్తి, అంజి,బెస్త సూరి, శర్మస్ తలారి రాముడు, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గంగాధర, పైదొడ్డి రాజు, మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి,ఓబులేశు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో శివాలయానికి లక్ష రూపాయల విరాళం

### మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర యాదవ్



శెట్టూరు మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అభివృద్ధి ఆధ్యాత్మికత సేవలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్ఫూర్తి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన సేవ భావాన్ని ఆదర్శంగా తీసుకున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర యాదవ్, యాటకల్లు గ్రామంలోని శివాలయం నిర్మాణానికి రూ 100000 విరాళం గా అందజేశారు. గ్రామ అభివృద్ధితోపాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందజేసినట్లు కుబేర యాదవ్ తెలిపారు. శివాలయం నిర్మాణం పూర్తి అయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక శాంతి సామాజిక ఐక్యత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు యువకులు కుబేర యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మార్గదర్శకంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని వారు ఆకాంక్షించారు

# రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రైతన్నలకు అండగా.. కూటమి ప్రభుత్వం నిలుస్తోందని టిడిపి మండల కన్వీనర్ గంటి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సుమితం ఆదేశాల మేరకు రైతన్న మీకోసం వారోత్సవాలను మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో కలిసి.. టిడిపి నాయకులు.. ఇంటింటికి తిరుగుతూ.. కూటమి ప్రభుత్వం రైతన్నల కోసం ప్రవేశపెడతున్న .. పథకాలను వివరిస్తూ.. కరపత్రాలను పంపిణీ చేశారు. పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను, మంచి దిగుబడి రావడానికి కావలసిన సలహాలు సూచనలు వ్యవసాయ అధికారులు ఇస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ సిబ్బంది, గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకాంత లక్ష్మీనారాయణ, నాయకులు సూర్యనారాయణ ఆచారి, మూడిండ్ల ఆదెప్ప, మనోహర, బ్రహ్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో పంట పెట్టు బడికి ఆర్థిక చేయూత, ఎరువుల సరఫరా, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. చెరువులకు నీరు అందిస్తూ భూగర్భ జలాల పెంపు కోసం “మన ఊరు..మన నీరు -- మన అందరి బాధ్యత కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.గత ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అది అధిగమించేందుకు రైతులు పండించిన పంటలను కొనుగోలు, అమ్మకాలను రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం స్వయంగా పంటలు కొనుగోలు చేసి రైతుకు అండగా నిలుస్తోందన్నారు. రైతాంగ సమస్యల కోసం క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు నాయకులు, అధికారులు సమన్వయంతో పని చేయా లని సూచించారు.గతంలో రైతు భరోసా పేరుతో రూ.12,500 మాత్రమే ఇచ్చారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుకు రూ.20,000 వరకు సహాయం అందిస్తోందని తెలిపారు. అనంతరం సీసీ రోడ్డు భూమి పూజ , మన ఊరు మన నీరు మన బాధ్యత



కార్యక్రమంలో చెరువు నందు జెసిబి తో స్వయంగా ఎమ్మెల్యే నే పూడిక తీసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు,డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున రావు, ఎంపీడీవో రామా నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు తోటసరోజమ్మ, మండల ప్రధాన కార్యదర్శి కుంచే నాగేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ బుగిడే గోవిందు, పీజీ మల్లికార్జున, మల్లెపూల రవి, వెంకటరమణ, ఉత్తన్ననాయక్, కోటిరెడ్డి, వెంకట నారాయణ, మాజీ ఎంపీటీసీ రంగయ్య, జనసేన నాయకులు ముని కుమార్, పులి కంటి నరసింహులు, ఓబులేసుతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మురడి ఆంజనేయస్వామి ఆభరణాలు అప్పగింత



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్ర మైన మురడి ఆంజనేయస్వామి ఆలయ అభరణాలు ఎట్టకేలకు పాత ఎండోమెంట్ అధికారి శ్రీనివాసులు మంగళవారం గ్రామస్తుల ఎదుట నూతన ఎండోమెంట్ అధికారి కే నరసింహారెడ్డికి. ఆభరణాలను అప్పగించారు.. ఇందులో అప్పగించిన దానిలో బంగారు 754.300 గ్రాములు, వెండి 96 కేజీ ల 477 గ్రాముల ఉన్నట్లు తెలిపారు... ఈ ఆభరణాలు , ఆంజనేయ స్వామి అర్చకులు, గ్రామ పెద్దల సమక్షంలో కొత్త ఈవోకు అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్, గ్రామ పెద్దలు పరంధామయ్య, ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పవన్, దేవాదాయ శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అగ్రిటెక్ వినియోగంతో... అన్నదాతకు మెరుగైన ప్రయోజనాలు

### ఏడిఏ ఎస్ సత్యనారాయణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అగ్రిటెక్ యాప్ వినియోగంతో అన్నదాతకు మెరుగైన ప్రయోజనాలు చేకూరుతాయని ఏడిఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సాయంత్రం మండలంలోని షేక్షానిపల్లి గ్రామంలో ఏడిఏ ఎస్ సత్యనారాయణ వ్యవసాయ సిబ్బందితో కలిసి రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటిని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల సమాచారాన్ని రైతులకు వివరిస్తున్నట్లు చెప్పారు. సాంకేతికతోనే సాగు ఖర్చు తగ్గించుట, పంటల దిగుబడి పెంచుట, నష్టాన్ని తగ్గించడంపై దృష్టి సారిస్తూ వ్యవసాయంలో డీప్ టెక్, కృత్రిమ మేధస్సు, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. రైతు వివరాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థలోకి తీసుకురావడం కోసం వ్యవసాయ శాఖ రాష్ట్రంలో ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య అందుబాటులోకి తెచ్చినట్లు గుర్తు చేశారు. భూమి, రైతు పంట సేవలు అన్ని ఒకే వేదికపై అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు అవగాహన



కల్పించారు. దీంతో రైతుకు వ్యవసాయ సేవలు వేగంగా అందడమే కాకుండా పథకాల అమలు సులభతరం అవుతుందని వివరించారు. వ్యవసాయంలో పారదర్శకత పెంచేందుకు రైతులే ఈ పంట నమోదు చేసుకునే వెసులుబాటును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఏఐ ఆధారిత బెస్ట్ సర్వలెన్స్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి పంటల్లో వచ్చే చీడపీడలను ముందే గుర్తించి రైతులకు సమయానుకూలంగా వ్యవసాయ సలహాలు, హెచ్చరికలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ పంట నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో రైతులకు యాప్ ద్వారా వాతావరణ సమాచారం, పంట సలహాలు, మార్కెటింగ్ ధరలు, తెగుళ్లు, చీడపీడల వ్యాప్తి హెచ్చరికలు, ప్రభుత్వ పథకాల వివరాలు ఒకటే వేదికలో అందుబాటులో ఉంటాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వ్యవసాయ నాయకురాలు రాజేశ్వరి, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ రాజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కలుషితమవుతున్న త్రాగునీరు... పట్టించుకోని అధికారులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామంలో త్రాగునీరు కొళాయి వద్ద మురికి నీరు నిల్వ ఉండి కలుషితమవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. కుళాయి వద్ద మురికి నీరు నిల్వ ఉండి చెత్తాచెదారం నిలువ ఉండడంతో దుర్వాసన కంపు కొడుతుంది. ఎండ వేడిమి విపరీతంగా పెరిగిపోవడంతో నీరు కలుషితం అవుతే వాంతులు విరోచనాలు, అతిసారా వ్యాధి సోకే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శికి అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పబ్లిక్ కొళాయి వద్ద నిలువ ఉన్న మురికి నీరు చెత్తాచెదారం తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# దర్గా హోన్నూర్ వీధుల్లో స్వాగతం పలుకుతున్న మురికినీరు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం దర్గా హోన్నూర్ గ్రామంలో సచివాలయం సమీపం దర్గా వీధి మురికి నీరు నిల్వ ఉండి దుర్వాసన కంపుకొడుతున్న పట్టించుకునే నాధుడే కరవయ్యారు. ఆ వీధిలో దోమలు పెరిగిపోయి ప్రజలు వివిధ రోగాలకు గురవుతున్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. దర్గాకు వచ్చే భక్తులకు ఈ మురికి నీరు స్వాగతం పలుకుతున్నాయి. ప్రతి ఒక్క భక్తుడు చీకొడుతున్నారు. రంజాన్, ఉగాది పండుగలు దగ్గరలో ఉండడంతో మురికి నీటిలోనే నడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిల్వ ఉన్న మురికి నీరును



తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆర్ట్స్ కళాశాలలో ప్రేరణ కార్యక్రమం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బి పరమేష్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థి దశలో ఏమి నేర్చుకోవాలి పేదరికాన్ని ఎలా అధిగమించాలి ఆత్మవిశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి అలాగే మనసును ఎలా శుద్ధి చేసుకోవా తెలియజేశారు. ప్రతి మనిషి కి లక్ష్యం లేకపోతే జీవితంలో ఏమీ సాధించలేమని విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా ఎంత చదివినా తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను ఎలా గౌరవించాలనే అంశంపై వివరంగా చెప్పడం జరిగింది. అంతేకాకుండా సెల్ ఫోనును ఎలా ఉపయోగించాలో ఏ విధంగా ఉపయోగించకూడదో తెలియజేశారు. జీవితంలో భయాన్ని వీడి ముందుకు సాగాలని మన ఆలోచనలను అదుపు చేసుకుంటే ఏదైనా సాధ్యమే అని తెలియజేశారు. మనిషి ఎంత పెద్ద కష్టాన్ని అధిగమిస్తే అంత గొప్పవారు అవుతారు అని డాక్టర్ బి.పరమేష్ నాయక్ తెలియజేశారు. విద్యార్థి దశలో సమయం చాలా విలువైనది అది సద్వినియోగం చేసుకోవాలని సమయం యొక్క విలువను తెలియజేశారు. ఎగ్జామ్స్ సమయంలో ఒత్తిడిని అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలి మనసును ఎలా అదుపులో ఉంచుకోవాలి అని అనేక విధాలుగా వివరించారు. కార్యక్రమంలో జువాలజీ విభాగాధిపతి డాక్టర్ బి.రాజశేఖర్, లెక్చరర్స్ జిఎల్ఎన్ ప్రసాద్, డాక్టర్ బి శ్రీదేవి, ఎస్.ఈ.అహమ్మద్, జి.గిరిధర్, ఎం.సలీం పాల్గొన్నారు. చివరగా మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ పరమేష్ నాయక్‌ను దృశ్యాలువాతో సత్కరించారు.

## బాల హక్కుల కమిషన్ సభ్యులుగా డాక్టర్ శ్రీనివాస్ మూర్తి

### అభినందనలు తెలిపిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, రాయల్ మురళి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల కమిషన్ సభ్యులుగా డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని నియమించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కూచి హరిప్రసాద్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోవా మద్యం పట్టివేత

### - 36 మద్యం బాటిల్లు, ఒక కారు స్వాధీనం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** గోవా నుంచి కారులో అక్రమంగా తరలిస్తున్న 36మద్యం బాటిళ్లను తాడిపత్రి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో చర్చ్ వద్ద మంగళవారం ఎక్సైజ్ సీఐ గడ్డం నాయుడు, అనంతపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయ నాథ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి వెహికల్స్ తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులకు కారులో తరలిస్తున్న అక్రమ మద్యం పట్టుబడింది. ఎక్సైజ్ పోలీసుల వివరాల మేరకు యాడికి మండలం రామరాజుపల్లి గ్రామానికి చెందిన షేక్ టోపీ రఫీ వలీ, పైలా కొండారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు గోవా రాష్ట్రానికి చెందిన 36 మద్యం బాటిళు పట్టుబడ్డట్టు తెలిపారు. ఇద్దరిలో పైలా కొండారెడ్డి పారిపోయాడు. రఫీవలి అరెస్టు కాగా, ఒకకారు, 36 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొండారెడ్డి కోసం కాలింపు చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.

## కరికెర కస్తూర్బా గాంధీ స్కూల్‌ను తహసిల్దార్ శ్రీధర్ తనిఖీ



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం కరికెర గ్రామం లో కస్తూర్బా గాంధీ పాఠశాలను గుడిబండ తహసిల్దార్ శ్రీధర్ తనిఖీ నిర్వహించారు ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ టీచర్లు హెల్పర్లు తో మాట్లాడుతూ పాఠశాల విద్యార్థు లకు సక్రమంగా భోజన వసతి, గ్యాస్ సిలిండర్, భోజన టైం టేబుల్ వంటగది ముడి సరుకులు వంటి పరిశీలించారు విద్యార్థులకు భోజనాలకు సంబంధించి ఎటువంటి లోటు ఉండకూడదని సక్రమంగా విద్యార్థులకు భోజన వసతి కల్పించాలని సూచిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన వంటి విషయాల పై చర్చించారు.

# వైకాపా పార్టీ కోసం చేసిన సేవలు మరువలేనివి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** వైకాపా పార్టీ కోసం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు చేసిన సేవలు మరువలేనివని మాజీ శాసనసభ్యులు పేర్కొన్నారు. గుంతకల్లు వైయస్సార్ సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లను గుంతకల్ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి మంగళవారం సన్మానించారు. గుంతకల్లు మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి అయి నిన్నటితో ముగిసినందున కౌన్సిలర్లను గౌరవిస్తూ గుంతకల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సమావేశాన్ని ఏర్పాటు చేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. కష్టకాలంలో పార్టీ వెనుక నడుస్తూ ఎన్నికల సమయంలో ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన మీలో ఏ ఒక్కరు ప్రలోభాలకు లోను కాకుండా అంకితభావంతో పార్టీ కోసం నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడినందుకు మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. పదవి కాలం పూర్తయింది అన్న నిరుత్సాహంతో లేకుండా రేపటి నుంచి మరింత ఉత్సాహంతో ప్రజల్లో ఉండాలని, రానున్న రోజులు మనవేనని గుంతకల్ మున్సిపాలిటీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేస్తామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో కూడా మన జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జండా ఎగిరేస్తామని రానున్న రోజుల్లో మరిన్ని సమస్యల పైన పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలిస్తే మీ అందరికీ మంచి రోజులు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చీ. భవాని, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, మైమున్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కౌన్సిలర్లు అందరూ గౌరవ మాజీ శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. మా సేవలను గుర్తించి మమ్మల్ని సన్మానించినందుకు మేము ఎప్పటికీ మీకు రుణపడి ఉంటామని మీ అడుగులోనే అడుగు వేస్తూ ఏ కార్యక్రమానికి పిలిపించిన మేమందరం మీ వెంటే నడుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జేఎన్టీయూఏ.. ఐఐటి మద్రాస్

## అవగాహన ఒప్పందం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జెఎన్టియుఏ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ప్లానింగ్ ఆచార్య ఎస్.వి.సత్యనారాయణలు ఐఐటి మద్రాస్లో జరిగిన స్వయం ప్లస్ 2వ వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా ఐఐటి మద్రాస్లో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు పరిధిలోని ఐసిఎస్ఆర్లో స్వయం ప్లస్ (ఎస్ డబ్ల్యూఎవైఎం ప్లస్) కోర్సుల రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐఐటి మద్రాస్ ప్రాంగణంలోని టి.టి. జగన్నాథన్ ఆడిటోరియంలో అకాడమిక్, పరిశ్రమ, ఉన్నత విద్యా రంగ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెఎన్టియుఏ ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శన రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నాని, స్వయం ప్లస్ ద్వారా విద్యార్థులకు నైపుణ్య ఆధారిత, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన కోర్సులను అందించేందుకు జేఎన్టీయూఏ-ఐఐటి మద్రాస్ మధ్య అవగాహన ఒప్పందం మార్పిడి చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పంద పత్రాలను ఆయా యూనివర్సిటీల ఉపకులపతిలు ఐఐటి మద్రాస్ తరఫున ఆచార్య వి.కమకోటి (ప్రొ.వి.కమకోటి) పరస్పరం మార్పిడి చేసుకున్నారు. కార్యక్రమంలో స్వయం ప్లస్ కోర్సుల కోఆర్డినేటర్ ఆచార్య సారధి(ప్రొ. సారధి), జేఎన్టీయూఏ డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ప్లానింగ్ (డిఎపి) ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటి మద్రాస్ ఆచార్య వి.కామకోటి మాట్లాడుతూ.. ఒప్పందం ద్వారా జేఎన్టీయూఏ విద్యార్థులకు స్వయం ప్లస్ వేదికపై అందించే పరిశ్రమ అనుసంధానిత కోర్సులు, ఉపాధి దృష్టితో రూపొందించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఆధునిక సాంకేతిక విద్యా అవకాశాలు మరింత ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అనంతరం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. ప్రస్తుత గ్లోబల్ విద్యా వాతావరణంలో డిగ్రీలతో పాటు నైపుణ్యాల పెంపకం అత్యంత కీలకమని, స్వయం ప్లస్ వంటి జాతీయ స్థాయి వేదికలు విద్యార్థుల భవిష్యత్తుకు కొత్త అవకాశాలను తెరవగలవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉన్నత విద్యాసంస్థలు, పరిశ్రమలు, ఆన్లైన్ లెర్నింగ్ ప్లాట్ఫారమ్ల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావడం విశేషంగా నిలుస్తుందని, ఈ చర్చలో విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు విశ్వవిద్యాలయాలు అనుసరించాల్సిన వ్యూహాలు, పరిశ్రమలతో అనుసంధానం, నైపుణ్యాభివృద్ధి కోర్సుల ప్రాముఖ్యత వంటి అంశాలపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీ ఫన్నల్ అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో ఆచార్య హెచ్. సుదర్శన రావు ప్యానెల్ సభ్యునిగా పాల్గొన్నారు.




## ముగిసిన మున్సిపల్ చైర్మన్ పాలనా పర్వం



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ చైర్మన్ పదవి కాలం పూర్తి అయిన తరుణంలో మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ కి ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సి పల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, చైర్మన్ ని దుశ్శాలువతో కప్పి, పూలమాలలు వేసి మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీలో అధికారుల పాలన ప్రారంభం కానున్న నేపథ్యంలో, చైర్మన్ తన పదవీ కాలంలో చేసిన సేవలను అందరూ గుర్తు చేసుకున్నారు. అతి తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అశీసులతో పట్టణ అభివృద్ధికి ఆమె చూపిన చొరవ, ముఖ్యంగా ప్రజలకు అధికారులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, ఒకే కుటుంబ సభ్యుల్లా పని చేయడం పట్ల హర్షం వ్యక్తమైందని చైర్మన్ ఆనందం వ్యక్తం చేసారు.

**సన్మాన గ్రహీత, మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ.**

పదవి అనేది బాధ్యత మాత్రమే, కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న ప్రేమ శాశ్వతమైనది. అధికారులు, సిబ్బంది ప్రజల సహకారంతో ఈ కొద్ది కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేయగలిగాం. ప్రజలతో నాకున్న ఈ అనుబంధం ఎప్పటికీ మరువలేనిది. నా పాలన ముగిసినా,మీ అందరి కష్టసుఖాల్లో తోడుగా ఉండే సామాన్య వ్యక్తిగా ఎప్పుడూ అందుబాటులో ఉంటాను.”అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంతోనే

## రైతులకు న్యాయం

### రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర యాదవ్



శెట్టూరు, మేజర్ న్యూస్ : రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి అనేక సంక్షేమ పథకాలు అందించి రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుబేర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ప్రభుత్వం అందించిన మూడో విడత అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. రైతులకు సకాలంలో రైతుల బ్యాంక్ ఖాతాలో అన్నదాత సుఖీభవ నగదు అందడం జరిగిందని అన్నదాత సుఖీభవ మూడో విడత కింద రైతుల ఖాతాలో నగదును జమ చేయడం జరిగిందని ఈ పథకం ద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూర్చడం జరుగుతుం దని రైతుల వ్యవసాయ పనులు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు నాణ్యమైన విత్తనాలు ప్రభుత్వం అందించి రైతులు పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర కల్పించడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలు కూడా కొనడం జరిగిందన్నారు. రైతన్నల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి రైతులను అన్ని విధాలుగా ఆదుకొని రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే ప్రతి సంవత్సరం రైతుకు 20వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతన్నలకు మేలు జరగాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు.

### మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే

# చర్యలు తప్పవు

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**

**కనగానపల్లి మోడల్ స్కూల్లో ఎమ్మెల్యే సునీత ఆకస్మిక తనిఖీలు**



**రామగిరి మేజర్ న్యూస్:** పిల్లలకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. మంగళవారం ఆమె కనగానపల్లి మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే సునీత రాకతో అక్కడి సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముందుగా పాఠశాల గేట్ వద్ద నుంచి అన్ని అంశాలు పరిశీలిస్తూ లోపలికి వెళ్లారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల విద్యాబోధన, తరగతి గదుల్లో వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనం వండే వంటగదిని పరిశీలించారు. ఆ పూట వండిన భోజనాన్ని రుచి చూశారు. అక్కడి పరిస్థితుల్లో కొంత మార్పు రావాలని సూచించారు. ఆ తర్వాత స్వయంగా తానే పిల్లలకు భోజనం వడ్డించారు. పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులను, సిబ్బందిని ఆదేశించారు. అలాగే అక్కడ పైప్ లైన్ లీకేజీ ఉండటంతో సాయంత్రం లోపు పరిష్కరించాలని ఆదేశించారు. గంటల వ్యవధిలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. టాయిలెట్స్ నిర్వహణ పనులు, కాంపౌండ్ వాల్, కిచెన్, డైనింగ్ హాల్ తో పాటు ప్రధాన రహదారి నుంచి పాఠశాల వరకు 750మీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి వీటికి నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లలకు అందించే ఆహారం నాణ్యతగా ఉండాలన్నారు. మెను ప్రకారం క్రమం తప్పకుండా భోజనం అందాలన్నారు. అలాగే పాఠశాల నిర్వహణ, విద్యాబోధనలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని సూచించారు.



### జోడు లింగాల సంగమేశ్వర స్వామి

## పూజా సామాగ్రి టెంకాయల వేలం..

**దేవాదాయశాఖఅధికారులు, సుబ్రహ్మణ్యం, సాకే రమేష్**

**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండల కేంద్రంలోని మహా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు దేవాదాయ పర్యవేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టెంకాయలు పూజ సామాగ్రి విక్రయించు కొను హక్కుకు గాను జరిగిన బహిరంగ వేలం నందు 6 మంది ఒక్కొక్కరు 10000 చొప్పున డిపాజిట్ ఆలయ అధికారులకు చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొన్నారు.అనంతపురానికి చెందిన శ్రీమతి వై.లక్ష్మీ నరసమ్మ హెచ్చు పాటదారుగా రెండు లక్షల 95000 వేల రూపాయలకు వేలం పాట ద్వారా ఆమె దక్కించుకున్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామస్తులు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు బాట వెంకటేష్, సింగల్ విండో ప్రెసిడెంట్ జయప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, బోయ నారాయణస్వామి, కుమ్మర వెంకట రాముడు, కుసాల నాగరాజు, శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేశులు, అంకెసంగప్ప అంకె బీమా ఆమిద్యాల రాము, దళిత నాయకులు సంగప్ప, ఎమ్మార్పీఎస్ లక్ష్మన్న, మనవుల ఆదినారాయణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# అన్నదాత క్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** ఆరుగాలాలు పాటు కష్టపడే అన్నదాతల క్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుంతకల్ మండలంలోని తిమ్మాపురం గ్రామంలో రైతన్న మీ కోసం ప్రోగ్రాం మండల వ్యవసాయ అధికారి శ్రీమతి డి.లీనా వసుంధర ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధి గా గౌరవ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ, పి.ఎం. కిసాన్ కింద ప్రతి రైతు కుటుంబంకు సంవత్సరానికి రూ. 20 వేలు ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. గ్రామ లోని రైతులు కుటుంబలకు ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాల గురించి రైతులకు వివరించారు. ఎల్నినో ప్రభావం వలన తక్కువ వర్షపాతం ఎక్కువ ఉషనోగ్రతలు ఉంటాయి కావున రైతులు తక్కువ ఎరువులు పురుగు మందులు వాడుతు బెట్టా పరిస్థితులకు తట్టుకునే పంటలను వేసుకోవాలి అని సూచించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ఈ అంశాలపై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో దాసు, డిప్యూటీ తాసిల్దార్ రాజకుమార్, జడ్పిటిసి కదిరప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ ా.లక్ష్మీదేవి, మండల రూరల్ కన్వీనర్ రామన్న చౌదరి, సర్పంచ్ అజయ్, శ్రీనివాస్ రావు, విహెచ్ఎ భార్గవి, వీఆర్వో సుధాకర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో నూతన

### వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హోమాలు నిర్వహించి స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు, యువకులు కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించడం విశేషం.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, ఆలయం నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరుగుతుందని భక్తులకు ఇది ఒక పవిత్ర క్షేత్రంగా మారుతుందని తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.

### అర్ధరాత్రి వేళ.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**- రాత్రిపూట గస్తీని పరిశీలించిన ఎస్పీ**



**హిందూపురం, మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అర్ధరాత్రి వేళ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సోమవారం అర్ధరాత్రి జిల్లాలోని హిందూపురం పోలీస్ సబ్ డివిజన్లోని హిందూపురం వన్ టౌన్, టూ టౌన్, రూరల్ అప్ గ్రేడ్, లేపాక్షి స్టేషన్లను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హిందూపురం పట్టణం లోని రహమ త్పూర్ సర్కిల్లో గస్తీలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. నేరాల నియంత్రణకు, అక్రమ రవాణా, ప్రజల భద్రత, అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా అరికట్టే దిశగా జిల్లా ఎస్పీ సారించారు. పోలీసులు రాత్రిపూట గస్తీ, పెట్రోలింగ్ చేపడుతున్నారా? లేదా? స్టేషన్లో ఎంత మంది సిబ్బంది వీధుల్లో ఉంటు న్నారు.. బీట్ సిస్టం ఎలా పని చేస్తోంది.. జిల్లా హెడ్ క్వార్టర్ నుండి పోలీస్ స్టేషన్లకు కమ్యూనికేషన్ వ్యవస్థ ఎలా ఉంది.. నైట్ బీట్ తిరిగే సిబ్బందికి కమ్యూనికేషన్ బీట్ సిస్టం పరిస్థితులు ఎలా ఉన్నాయి అన్న విషయాలపై జిల్లా ఎస్పీ స్వయంగా స్టేషన్లను పరిశీలించి తెలుసుకోవడం జరిగింది. రాత్రిపూట గస్తీలను చేపట్టి చోరీలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లాలో నేరాలు అసాంఘిక కార్యకలాపాలు నియంత్రించడమే పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## పీ4 కార్యక్రమంతో ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి అత్యంత కీలకమైన అంశాలపై కానిస్టిట్యుయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ధర్మవరం అభివృద్ధికి ఒక మార్గదర్శకంగా నిలిచేలా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ముఖ్యంగా పీ4 కార్యక్రమం అమలు, బంగారు కుటుంబాల గుర్తింపు ప్రక్రియ, ప్రాజెక్ట్ రిపోర్టుల తయారీ మరియు అమలు దశలపై అధికారులతో లోతైన సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 6,345 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వాటిలో ఇప్పటికే 3,450 కుటుంబాలను 579 మంది మార్గదర్శులు దత్తత తీసుకుని సహకారం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, ప్రతి అర్హ కుటుంబానికి సకాలంలో ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి మాట్లాడుతూ... పీ4 కార్యక్రమం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఒక సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని ప్రతి వర్గం ప్రజలు ఒకరికి ఒకరు తోడ్పాటునిస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పీ4 కార్యక్రమం భాగంగా సుమారు ?98 లక్షల వ్యయంతో పలు సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధి చేసిన తాగునీటి అందుబాటు కోసం గరిసేనపల్లి, పైపేడు, పిన్నదరి, రేగాటిపల్లి, పోతుకుంట, శివంపల్లి గ్రామాలలో ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. యువత అభివృద్ధి కూడా తమ ముఖ్య లక్ష్యాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.

## ముగిసిన మున్సిపల్ పాలకవర్గం గడువు

**- ఆఖరి సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సన్మానించిన కౌన్సిలర్లు, అధికారులు**



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా అధ్యక్షతన చివరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ముందుగా అజెండాలో పొందుపరిచిన చర్చించి ఆమోదింప చేశారు. ప్రస్తుత మున్సిపల్ కౌన్సిల్ రేపటితో గడువు ముగుస్తుండడంతో పలువురు కౌన్సిలర్లు సమావేశంలో ఐదేళ్ల కాలంలో తమవార్డులు పరిధిలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సమావేశంలోనే తమ వార్డుల్లో అభివృద్ధి నిధులు మంజూరు కోసం అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చామని.. అధికారుల మనసు నొప్పించి ఉంటే తమను క్షమించాలి అంటూ కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా ను కౌన్సిలర్లు, అధికారులు సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను మున్సిపల్ చైర్పర్సన్ గా ఎంపిక చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే మునిసిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు సైతం ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశానంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద కౌన్సిలర్లు, అధికారులు కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ ప్రత్యేక అధికారి, కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**మూడు బైక్‌లు, బంగారు కమ్మలు స్వాధీనం!!**




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాలు మరియు ఇళ్ల దొంగతనాలపై పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టగా కీలక విజయాన్ని సాధించారు. అంతర్రాష్ట్ర స్థాయిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి, అతని వద్ద నుంచి మూడు మోటార్ సైకిళ్లు మరియు 8 గ్రాముల బంగారు కమ్మలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ . జగదీష్, ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు, పక్కా సమాచారంతో స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలోని గోశాల వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఐ వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. అరెస్టయిన నిందితుడు బిస్కెట్ ఫయాజ్ (24), వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. ఇతని స్వస్థలం అనంతపురం నగరంలోని ఓబుల్‌దేవ్ నగర్ కాగా, ప్రస్తుతం రాప్తాడు మండలం సిపిఐ, కాలనీలో నివసిస్తున్నాడు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాలలో ఇతనిపై గంజాయి, ఇళ్ల దొంగతనాలు మరియు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు సంబంధించిన పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. జిల్లాలో ఇటీవల నమోదైన పలు బైక్ చోరీలు మరియు ఇళ్ల దొంగతనాలకు కూడా ఇతనే కారణమని పోలీసులు వెల్లడించారు. ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన అనంతపురం పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంచారు. ఈ అరెస్టుతో మరిన్ని కేసులు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. జిల్లాలో చోరీలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అనుమానాస్పద వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## నేడు పుట్టపర్తిలో వికలాంగుల
# ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభం



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** వికలాంగులకు ఉచిత బస్సు పథకం కార్యక్రమాన్ని నేడు పుట్టపర్తిలో ప్రారంభించనున్నట్లు డిఆర్డిఏ పిడి నరసయ్య, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర లు ప్రారంభిస్తారన్నారు. వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కార్యక్రమం ప్రారంభం సందర్భంగా మంగళవారం సాయంత్రం రీజినల్ మేనేజర్ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, డిపో మేనేజర్ ఇనయతుల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన తదితరులు ఏర్పాట్లు పరిశీలించారు. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి జిల్లాలోని వికలాంగులు, వృద్ధులు కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కొరకు ఏర్పాటు చేసే బస్సులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

## జల ప్రదాతకు
# కాలవ కృతజ్ఞతలు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, రాయదుర్గం నియోజకవర్గానికి జల్ జీవన్ మిషన్ వర్తింపజేస్తూ రూ.390కోట్ల నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి చాంబర్లో మంగళవారం సాయంత్రం ఆయనను కలుసుకొని రాయదుర్గం నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం. చూపుతున్న ప్రేమ, అభిమానం, ఆప్యాయతలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ వర్తింపజేసిన ఎనిమిది నియోజకవర్గాల్లో వెనుకబడ్డ రాయదుర్గం నియోజకవర్గాన్ని చేర్చడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. ఈ పథకంతో నియోజకవర్గ వ్యాప్తంగా 153 గ్రామాల పరిధిలోని 55,726 కుటుంబాలకు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు. 2058 వరకు మూడు దశాబ్దాల పాటు నియోజకవర్గంలో ఏ ఒక్కరికి తాగునీటి సమస్య ఎదురు కాకూడదన్న పెద్ద మనసుతో ఈ పథకాన్ని మంజూరు చేశారని ఆనందం వ్యక్తపరిచారు. ఇంటింటికీ మంచినీరు అందించే మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రూ.986కోట్ల విలువైన జీడిపల్లి - బైరవాణితిప్ప ప్రాజెక్టు పనులను పునఃప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వడంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపినట్లు అవుతుందన్నారు. బలహీనంగా ఉన్న హెచ్ ఎల్ సి ఆధునీకరణ కోసం గత ఏడాది రూ.32 కోట్లు మంజూరు చేయడం ద్వారా సకాలంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించగలిగామని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరై అర్ధాంతరంగా ఆగిపోయిన గుమ్మఘట్ట మండలం గోనబావి బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి రూ.12 కోట్ల నిధులు ఇచ్చి, వెనుకబడిన ప్రాంత ఆడబిడ్డల విద్య పట్ల సీఎం. చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అందిస్తున్న గొప్ప సహకారం రాయదుర్గం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే కాలవ విన్నవించారు.

## అధికారులకు మరియు ప్రజలకు మధ్య
# వారధిగా సర్వసభ్య సమావేశాలు

**... ఎంపీడీవో గంగావతి**




**రామగిరి మేజర్ న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం సాధారణంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ప్రజల మధ్య కీలక చర్చా వేదికగా నిలుస్తుంది అని రామగిరి మండల ఎంపీడీవో గంగావతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశాల్లో ప్రధానంగా తాగునీటి సమస్య వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి, మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయాలు మరియు పైప్‌లైన్ మరమ్మతులపై చర్చ జరిగింది. అలాగే రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, సాగునీటి కాలువల నిర్వహణ మరియు ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల పురోగతి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు (మరుగుదొడ్లు, విద్యుత్), అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది లభ్యత వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా సమయాలు, గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు అంతర్గత రహదారుల నిర్మాణం, మురికి కాలువల పూడికతీత మరియు పెండింగ్‌లో ఉన్న సివిల్ పనుల పూర్తి చేయుట వంటి అభివృద్ధి పనులు గురించి అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయి లీల మండల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సైనిక కుటుంబంలో విషాదం

**– ముష్టూరు గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సత్య కుమార్ యాదవ్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముష్టూరు గ్రామానికి చెందిన మాజీ సైనికుడు దాసరి నరసింహులు కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. నరసింహులు కుమారుడు దాసరి రఘువంశి ఫిబ్రవరి 28న బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనపై సానుభూతి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ సత్య కుమార్ యాదవ్, మంగళవారం ముష్టూరు గ్రామంలోని బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు కలిగించాలని వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దేశానికి సేవ చేసిన మాజీ సైనిక కుటుంబంలో ఇలాంటి విషాదం చోటుచేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. దాసరి రఘువంశి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**నల్లచెరువు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి నేను ప్రకారం ఆహారం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ పరిసరాలను పరిశీలించి జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఏటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని. అధికారులు అందుబాటులో ఉంటూ విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ జరపాలన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురున్నారు.

# మన పల్లె - మన నీరు కార్యక్రమం

**నల్లచెరువు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పంతుల చెరువు గ్రామంలో ఇరిగేషన్ అధికారులు ఆదేమ్మ ఆధ్వర్యంలో మంగళవారం మన పల్లె మననీరు కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పెంపు పనుల కార్యక్రమాన్ని మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు చేతులు మీదుగా ప్రారంభించారు. కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ రైతాంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సంరక్షణ ధ్యేయంగా భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపట్టిన మన పల్లె మననీరు ద్వారా అభివృద్ధి పనులను అందుబాటులోకి తెస్తు చెరువులు నీటి సంరక్షణతో రైతన్నలకు నీరు అందుబాటులో ఉండి రైతాశీగానికి ఉపయోగపరంగా ఉంటుందని. దీని ద్వారా నీటి ఎద్దడి లేకుండా పంటలు దిగుబడికి అనుకూల మార్గమన్నారు. అనంతరం అల్లు గుండు గ్రామపంచాయతీ రత్నాలపల్లిలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్ బాబు పాల్గొని రైతాంగం ప్రభుత్వ పథకాలపై ప్రజలకు కరపత్రాలు అందజేసి ప్రజలతో ముచ్చటించారు. నీటి సంరక్షణకమిటీ చైర్మెన్ నారాయణ. సర్పంచ్ రమణారెడ్డి. విఆర్వో సుశీల. వ్యవసాయ సిబ్బంది గీతా. తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హాస్టల్ ను తనిఖీ చేసిన తహసిల్దార్...



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల కేంద్రమైన లేపాక్షి లోని బీసీ గర్ల్స్ హాస్టల్, ఎం జె పి ఏ పి పాఠశాల, కాలేజీని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి తనిఖీ చేశారు , ఈ సందర్భంగా ఆమె వంటకు కావాల్సిన సిలిండర్లను పరిశీలించి సరిపోతాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు , వారి తహసిల్దార్ తో మాట్లాడుతూ ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బంది లేదని తెలియజేశారు , ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించడం జరిగింది, అనవసరంగా అధికంగా గ్యాస్ వేస్ట్ చేయరాదని వంట చేసేవారికి తహసిల్దార్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ మోహన్ నాయక్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ సెక్రటరీలకు ఎంపీటీసీలు ఉపసర్పంచులకు ఒక్కరోజు సమావేశం..

**ఎంపీడీవో కుల్లాయిస్వామి**



**కూడేరు. మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయము నందు మంగళవారం ఎంపీటీసీలు ఉపసర్పంచులు గ్రామపంచాయతీ సెక్రటరీలకు గ్రామపంచాయతీ గ్రామాల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.,లోకల్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ తొమ్మిది అంశములపైన గ్రామపంచాయతీట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా ఉపముఖ్యకార్యనిర్వహణాధికారి జిల్లా ప్రజాపరిషత్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు గ్రామాల అభివృద్ధి పై తొమ్మిది ముఖ్య ఉద్దేశాలను సమావేశంలో వివరించడం జరిగింది. 1పేదరికం లేని గ్రామపంచాయతీ,2 ఆరోగ్యకరమైనగ్రామపంచాయతీ,3.బాలల స్నేహపూర్వక గ్రామపంచాయతీ,4. నీటి సమృద్ధికలిగినగ్రామపంచాయతీ 5 పచ్చదనం పరిశుభ్రత కలిగిన గ్రామపంచాయతీ 6.స్వయం సమృద్ధి గలిగిన గ్రామపంచాయతీ 7. సామాజిక న్యాయ సంబంధ గ్రామపంచాయతీ 8 స్థానిక స్వపరిపాలన గురించి 9 మహిళల స్నేహపూర్వక గ్రామపంచాయతీ వీటి పై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. డిప్యూటీ సీఈవో,జి వెంకటసుబ్బయ్య ఎంపీడీవో పి కుల్లాయి స్వామి,డి పి ఆర్ సి డి సి ఓనిర్మల్ ప్రకాష్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం

- పేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె
-నల్లమాడలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి,
-పల్లె ఉమా జ్ఞాపకార్థంగా బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం తోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ సమీపంలోని ముస్లిం కాలనీలో మైనార్టీ జిల్లా నాయకుడు సలాంఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు ఏర్పాటు చేసిన దుస్తులు నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పంపిణీ చేశారు. ఆపై వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం పక్షపాతి అని కొనియాడారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలో నిర్వహించి పండుగను ఎంతో పవిత్రంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు రైతాంగం సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను కోరుకున్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. హిందువునైన తనకు 2014 లో మైనార్టీ మంత్రిగా అల్లా దయతో చంద్ర బాబు మంత్రివర్గంలో పనిచేసే అవకాశం ఇచ్చారని తెలిపారు. పేద ముస్లిం కుటుంబంలో వివాహం చేసుకున్న యువతికి ప్రభుత్వం లక్ష రూపాయలు దుల్హన్ పథకం కింద ఆర్థికసాయం అందిస్తోందన్నారు. అదేవిధంగా పేద ముస్లింలు హజ్ యాత్ర ,మక్కా మసీదు సందర్శనకు ప్రభుత్వం ముస్లిం మైనార్టీ లకు ఆర్థికసాయం కల్పించినట్లు తెలిపారు. మసీదుల మరమ్మతుల కోసం ఒకొక్క మసీదుకు 10 వేలు చొప్పున ప్రభుత్వం ద్వారా నిధులు ఇచ్చి ఆదుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏనాడు కూడా ముస్లింల అభివృద్ధికి నిధులు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. ఈ రంజాన్ మాసంలో ముస్లింలందరూ ఎంతో పవిత్రంగా రంజాన్ పండుగను అత్యంత వైభవంగా ఆనందం గా జరుపుకోవాలని కోరారు. అనంతరం పలువురు ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే మాజీ మంత్రి చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం నల్లమాడ సర్కిల్లో పల్లె ఉమా జ్ఞాపకార్థంగా ఆర్టీసీ బస్ షెల్టర్ నిర్మాణానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు.

### స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

నల్లమాడ మండల కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మంజూరైన స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి సూచించారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి. ఎంపీడీవో అంజనప్ప, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , సహకార సొసైటీ నెంబర్ వైసీ గంగులప్ప నాయుడు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, కోట్ల దేశాయి మంజునాథ్ రెడ్డి, పాపారాయుడు, మస్తాన్ వలి,రమణ , ప్రసాద్ రెడ్డి,మధు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఓడీ చెరువు

## ఆస్తి పన్నుపై 50% వడ్డీ రాయితీ..

ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఎం జస్వంత్ రావు పిలుపు..



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్..** అనంతపురం: నగర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ ప్రకటించింది. జి.ఓ.యం.యెస్. నెం.58, తేదీ 16-03-2026 ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి 31-03-2026 లోపు చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంత్ రావు తెలిపారు. ఈ మేరకు ప్రజల సౌకర్యార్థం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. వేణుగోపాల్ నగర్ 5వ సచివాలయం, పాతవూరు తాడిపత్రి రోడ్డు 17వ సచివాలయం, శ్రీనగర్ కాలనీ 52వ సచివాలయం, రాంనగర్ 54వ సచివాలయం, రెండవ రోడ్డు స్టడీ పార్క్ సమీపంలోని 64వ సచివాలయంలో ఈ కౌంటర్లు పనిచేస్తాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ కేంద్రాల్లో ఆస్తి పన్ను, నీటి పన్నులను చెల్లించవచ్చని తెలిపారు. సెలవుదినాలు, పండుగ రోజుల్లో కూడా మార్చి 31 వరకు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. అదేవిధంగా ఆన్‌లైన్ ద్వారా కూడా పన్నులు చెల్లించే సదుపాయం ఉందని, అధికారిక వెబ్‌సైట్ ద్వారా క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, యూపీఐ ద్వారా చెల్లించవచ్చని చెప్పారు. నగదు, చెక్కులు, డీడీల రూపంలో నగరపాలక సంస్థ కార్యాలయం లేదా సంబంధిత సచివాలయాల్లో చెల్లించవచ్చని సూచించారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని బకాయిలు లేకుండా పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఎం జస్వంత్ కోరారు.

## రంజాన్ పండుగ కోసం ముతవల్లిలకు, ఇమామ్‌లకు వస్త్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

20 ఏళ్లుగా రంజాన్ సందర్భంగా కానుకలు పంపిణీ





**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్** : ముస్లిం, మైనార్టీ సోదరులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎస్సార్సీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఎస్సార్సీ ఇన్ఫ్రా డెవోలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్ , మహీధర్ రెడ్డి స్వంత నిధులతో స్థానిక ముస్లిం, మైనార్టీ నాయకులతో కలసి పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముత్తివల్లిలు, ఇమామ్ లు మతపెద్దలకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీ సోదరులకు ప్రతిఏడు ఇఫ్తార్ విందుతో పాటు రంజాన్ తోఫా లేదా కానుకలు అందజేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు..నా కుటుంబంతో సమానంగా వారి కుటుంబాలు మావే అన్న భావంతోనే వారికి మాకు చేతనైనంత సాయం చేస్తున్నాము అన్నారు..మేము సంస్థ స్థాపించిన నాటి నుంచి ఆ అల్లా ఆశీస్సులతో నలుగురం కలసి అభివృద్ధి చేసుకున్నాం. మేం సంపాదించిన దాంట్లో కొంత దానం చేయడం జరుగుతోంది.ఇక మన ప్రాంతంలో చాలా వరకు పేద వాళ్ళు ఉన్నారు వారికి కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎప్పటికప్పుడు తోడుగా నిలుస్తున్నామని, మేము అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నారన్నారు.

## ఈతకెళ్లి ఆర్మీ కానిస్టేబుల్ మృతి..



**గుత్తి మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గొల్ల అంజి (23) మంగళవారం ఈతకెళ్లి మృతిచెందారు.. గ్రామంలోని లక్ష్మీ దేవి వేంకటేశు.దంపతుల కుమారుడు గొల్ల అంజి కాశ్మీర్ లో గత మూడు సంవత్సరాల నుండి ఆర్మీ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారన్నారు. గతపదిరోజులు క్రితం స్వగ్రామానికి వచ్చిన అతను ఈతకు స్నేహితుల తో కలిసి గ్రామ సమీపంలోని పెద్ద కుంటలో దిగినట్లు తెలిపారు. ఈతకు దిగిన ఆర్మీ జవాన్ ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో తోడు వెళ్లిన వారు గ్రామంలో తల్లిదండ్రుల కు గ్రామస్తులకు సమాచారం తెలిపారు.కొద్ది సేపటికి ఆర్మీ కానిస్టేబుల్ మృతదేహాన్ని గుర్తించారు ఈ విషయం తేలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టు నిమిత్తం మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు.



## గతంలో ఎప్పుడూ లేని విధంగా పేదల వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది

– పరిటాల శ్రీరామ్

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి, ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** గతంలో ఎప్పుడూ లేని విధంగా పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోందని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజవర్గంలోని మొత్తం 27మందికి గాను రూ.36లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా కొంత మందికి మాత్రమే సాయం అందేదన్నారు. కానీ ఇప్పుడు పేదల ఆరోగ్యానికి ఖర్చు చేసి ఇబ్బందులు పడ్డారని చెప్పగానే ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించింది.. సాయం చేస్తున్నారన్నారు. ఈ 21నెలల్లోనే నియోజకవర్గంలో మా వైపు నుంచి 360మందికి రూ.2.55కోట్ల రూపాయల సాయం అందిందన్నారు. ఆపద సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణి కుమార్, సుధాకర్, బత్తలపల్లి నారాయణరెడ్డి, కేశగాళ్ళ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# వడదెబ్బ నివారణ పై ర్యాలీ

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండల కేంద్రంలోని వడ్డే కాలనీలో వైద్యాధికారి డా చల్లా శ్రీలక్ష్మి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తన సిబ్బందితో కలిసి వడదెబ్బ గురించి అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఉదయము 11 గంటల లోపలే అన్ని పనులు ముగించుకుని ఇళ్లు చేరాలని, 11తరువాత ఎండలో తిరగరాదని, ఎండ తీవ్రత ఉక్క పోత వల్ల మన శరీరంలో నీరు లవణాలు చమట రూపంలో బయటికి వెళ్లి అపస్మారక స్థితికి వెళ్తారని ప్రాణానికే ప్రమాదం అని నీరు ఎక్కువగా తాగాలని ఇంట్లో దొరికే ద్రవపదార్థాలు త్రాగొచని ఆసుపత్రికి పోయెలోపు ప్రథమ చికిత్సలో భాగంగా వడదెబ్బ సోకిన వ్యక్తిని మొదట నీడకు చేర్చాలని, బట్టలు వదులు చేసి గాలి ఆడెల చూడాలని, శరీరమంతా వేడిగా వుంటుంది కాబట్టి తడి గుడ్డ వైద్యం చేయాలని, ఎండలో తిరిగేవారు తెల్లని టోపి దుస్తులు టవల్లు వాడాలన్నారు. కలుషిత నీరు తగరాదని వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలని, అలాగే ఈ కాలంలో డయేరియా, అతిసార వ్యాధి అనే అంటు వ్యాధులు సోకునని వొంట్లో నీరు శరీరంలో వెళ్ళిపోయి ప్రాణాపాయ స్థితి ఏర్పడునని ఆశ, ఏయన్ఎం, అంగన్వాడీ వారి దగ్గర ఓఆర్ఎస్ ద్రావణం ప్యాకెట్లు దొరుకునని ఒక లీటర్ కాచి చల్లార్చిన నీటిలో ఒక పొట్లం కలిపి తగవలేనని



ఇది 24 గంటలు మాత్రమే వాడాలని తరువాతా కొత్త పొట్లం కలపాలని, పొట్లం దొరకనిచో మన ఇంట్లోనే ఓఆర్ఎస్ ద్రావణం మనమే కలుపుకోవొచ్చని ఒక పెద్ద గ్లాస్ లో కాచి చల్లార్చిన నీరు తీసుకుని చిటికెడు ఉప్పు చారెడు పంచదార వేసి కలిపి ద్రావణాన్ని త్రాగి ప్రాణాలు కాపాడుకోవచ్చని ఆసుపత్రికి పోయేలోపు ఈ ప్రథమ చికిచ చేసుకోవాలని, ఈ ద్రావణం రుచి మన కంటి నీరు రుచి వుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ అఫీసర్ యన్, ఈశ్వరయ్య, హెల్త్ సూపర్ వైజర్ జే రుక్మిణి, ఏఎన్ఎం భాగ్యశ్రీ, ఆశ కార్యకర్తలు రంగావెని, మధులత, శివగంగమ్మ పాల్గోన్నారు.

# నేడు మంత్రి ఎస్ సవితమ్మ పర్యటన



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని పాలసముద్రం మరియు సామల పల్లి గ్రామాల్లో మంత్రి ఎస్ సవితమ్మ పర్యటించి, అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 9:00 గంటలకు సామలపల్లిలో జరిగే రైతన్న మీకోసం అనే కార్యక్రమం లో భాగంగా పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమం రైతులతో ముఖముఖి కార్యక్రమం మంత్రి సవితమ్మ పాల్గొంటారన్నారు. అలాగే ఉదయం 10.00గంటలకు పాలసముద్రం పంచాయతీ కేంద్రంలో పాలసముద్రం చెరువు సుందరీకరణ పనులు నిమిత్తం వాటర్ షేడ్ నిధులతో రూ.50లక్షల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వం తరపున వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మాతృ శిశు మరణాలపై

# సమీక్ష సమావేశం

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురంలో డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన జిల్లాలో జరిగిన మాతృ మరణాలు శిశు మరణాలు పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో , 6 శిశు మరణాలు పై సమీక్ష నిర్వహించడం జరిగింది. గ్రామస్థాయిలో పనిచేసినటువంటి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ముఖ్యంగా మాత శిశు సేవలపై శ్రద్ధ వహించి భవిష్యత్తులో జిల్లాలో ఎలాంటి మాత శిశు మరణములు జరగకుండా చూడాలని చెప్పడం జరిగినది. ముఖ్యముగా గర్భవతులకు మరియు బాలింతలకు ప్రభుత్వము నుంచి ఇచ్చు సేవలు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలో ఉన్న గర్భవతులు గాని బాలింతలు గాని చిన్న పిల్లలకు తగిన పరీక్షలు నిర్వహించి ప్రమాదకరమైన లక్షణములు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మందులు ఇప్పించి వాటిని క్రమం తప్పకుండా వాడేలా చూడాలని చెప్పడం జరిగింది. గ్రామస్థాయిలో ముఖ్యముగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట్టినప్పుడు పిల్లలు వారి వయస్సు తగ్గ బరువు ఉన్నదా లేదా అని బరువులు చూడాలని మరియు వారి ఎత్తుకు తగ్గ బరువు కొలతలను ఎం సి



హెచ్ కార్డు నందు నమోదు చేయాలని సూచించడం జరిగింది మరియు గర్భవతులు బాలింతలు మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అంగనవాడి కేంద్రం నుండి పోషకాహారము తీసుకోవాలని అలాగే కాన్పు అయిన తర్వాత 180 రోజులు ఐరన్ మరియు క్యాల్షియం మాత్రలు వాడాలని చెప్పడం జరిగినది ప్రతి నెల 9వ తేదీ మరియు 10వ తేదీ పిఎంఎస్ఎంఏ ప్రోగ్రామ్ నందు కచ్చితంగా పీహెచ్ స్థాయిలో ఉన్న గర్భిణులకు వైద్య అధికారులకు తప్పక పరీక్ష చేయాలని మరియు అవసరమైన వారికి టిఫ స్కానింగ్ కు రిఫర్ చేయాలని దీని ద్వారా జన్యుపరమైన లోపములో గల పుట్టే పిల్ల లను నివారించవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి డి ఐ ఓ, డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్ డిసిహెచ్ ఎస్ డాక్టర్ సోమశేఖర్ , మత్తుమందు వైద్యులు, డాక్టర్ దినకర్, చిన్నపిల్లల వైద్యులు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డిపిఎమ్ఓ, డాక్టర్ బి విష్ణుమూర్తి ఎన్ సి డి పి ఓ, పి ప్రమీల దేవి, హేమలత పాల్గొన్నారు.

# మత సామరస్యానికి నిదర్శనం...
# ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

**సాఫ్ట్వేర్ ఇంజనీర్ తాడిమర్రి దినేష్**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని బుదిలి గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ తాడిమర్రి దినేష్, కుమారుడు తాడిమర్రి దేవాన్ష్ తండ్రి తాడిమర్రి లోకేష్ వారి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రస్తుతం బెంగళూరులో స్థిరపడి ఉన్న తాడిమర్రి దినేష్, తన స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు 30రోజులపాటు ఉపవాస దీక్షను ఎంతో భక్తి, నియమ నిష్ఠలతో పాటిస్తుండగా, వారి ఉపవాస విరమణ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మతాలకు అతీతంగా అందరూ కలిసి పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తాడిమర్రి దినేష్ చేస్తున్న ఈ మంచి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.



# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రతి సంవత్సరం అనావతి మాదిరిగానే సాయి ట్రస్ట్ వారు ఈ సంవత్సరం కూడా అరవింద నగర్ లోని మసీద్ నందు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ మాట్లుడుతూ హిందూ, ముస్లిం సఖ్యత మరియు మత సామరస్యం కొరకు ఏర్పాటు చేస్తున్న పవిత్ర రంజాన్ మాసం నందు ఉపవాస దీక్షలో వున్నా ముస్లిం సోదరులకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని బాబా స్ఫూర్తి తో కేవలం హిందువుల పండుగలే కాకుండా అన్ని మతాల పండుగలు సాయి ట్రస్ట్ తరపున నిర్వహిస్తున్నామనిపేదవాని యొక్క ఆకలి విలువను తెలియచేయడం కొరకే ప్రతి మతం లోను ఉపవాస దీక్ష ఏర్పాటు చేసారని అన్నారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ షిరిడి సాయి బాబా జీవించి వున్న రోజుల్లో కూడా హిందూ ముస్లిం ఐక్యత కొరకు శ్రీరామ నవమి సందర్భంగా లో జెండా పండుగ, చందనోత్సవం ఏర్పాటు చేయడమే కాకుండా థానే స్వయంగా వివిధ పదార్థాలను వండి భక్తులకు వడ్డించేవారని భిక్షాటన ద్వార మన కర్మలను తొలగించే వారని అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త భోదనలను ఆచరించడంలో ముస్లిం సోదరులకు ఎంతో ఉపయుక్తం. నెల రోజుల పాటు కటోర ఉపవాస దీక్షలో పవిత్ర ఖులాన్ ను పటిస్తూ వున్న ముస్లిం సోదరులకు ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సిబ్బంది రాఘవేంద్ర, నరేష్ వెంకటేష్, అసలు తదితరులు పాల్గొన్నారు.



## అమిలినేని సురేంద్రబాబు యూత్ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండుతున్న ఎండలు నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే స్ఫూర్తితో పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో అమిలినేని సురేంద్ర బాబు యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ భాస్కర్, పట్టణ సీఐ హరినాథ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ హరినాథ్ మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందించడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యాలయానికి వచ్చే ప్రజలకు,రైతులకు చల్లని నీరు త్రాగడానికి అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా నీరు త్రాగాలని, అవసరం లేకుండా ఎండలో తిరగవద్దు అని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయం వద్ద ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ కన్వీనర్ మురళి, జయం పనింద్ర, రమేష్, 12వ వార్డు మహిళా నాయకురాలు అరుణ, బాల తేజ యాదవ్, గొర్ల పవన్ యాదవ్ ఎరుకలహరి తదితరులు పాల్గొన్నారు.

# 15 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వ్యాక్సిన్




చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్ ) మండలంలోని నాగసముద్రం సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు హెచ్. పి.వి. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు వీధుల్లో తిరుగుతూ వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు తదుపరి 14 సంవత్సరాలు వయసు కలిగి 15 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వ్యాక్సిన్ వేయటం జరుగుతుంది. బుధవారం, శనివారం రోజులలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ప్రతిరోజు పదిమంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వటం జరుగుతుందని వైద్యాధికారి రవినాయక్ తెలిపారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను కలిసిన నసనకోట గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్...



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలకు ఇన్చార్జి ప్రిన్సిపల్ గా విజయ కుమారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నూతన ప్రిన్సిపాల్ విజయ కుమారి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను వెంకటాపురం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిటాల సునీతమ్మకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలను తీసుకురావాలని, విద్యార్థుల శ్రేయోభివృద్ధి కోసం పనిచేయాలని ప్రిన్సిపాల్ విజయ కుమారి కి సూచించారు.

# కూటమి పాలనలో చేనేతకు బంగారు భవిష్యత్తు

**-మంత్రి సత్య కుమార్ యాదవ్**

**-ఎనిమిది నెలల్లో ధర్మవరంలో మెగా క్లస్టర్ ప్రారంభిస్తాం: మంత్రి సవితమ్మ**

**- చేనేత క్లస్టర్ రాకతో పెను మార్పులు సత్యం: పరిటాల శ్రీరామ్**






**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో చేనేత పరిశ్రమకు బంగారు భవిష్యత్తు రావడం ఖాయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొనగా ఎనిమిది నెలల్లో ధర్మవరంలో మెగా క్లస్టర్ ప్రారంభిస్తామని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌పై మంగళవారం చేనేత కార్మికుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, టెక్స్టైల్స్ కమిషనర్ రేఖ రాణి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డి లతో కలిసి మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,.... చేనేత కార్మికుల సమస్యలు తనను ఈ రంగంపై లోతుగా అధ్యయనం చేయడానికి పరిటాల శ్రీరామ్ రేగాటిపల్లి మధుసూదన్ రెడ్డి సూచనలు తనను ఎంతో ప్రేరేపించాయని తెలిపారు. ధర్మవరం అంటే చేనేత, చేనేత అంటే ధర్మవరం" అనే స్థాయికి ఈ ప్రాంతం ఎదిగిందని, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ధర్మవరం పట్టు చీరలు మన పూర్వీకుల గొప్ప వారసత్వానికి ప్రతీక అని కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్లూమ్ మెగా క్లస్టర్‌ను ధర్మవరానికి తీసుకురావడం జరిగిందన్నారు. క్లస్టర్ తీసుకురావడం వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి, రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవిత కి, టెక్స్టైల్ కమిషనర్ రేఖారాణి గారికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుమారు ?40 కోట్ల కేంద్ర నిధులతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును మాస్టర్ వీవర్స్ భాగస్వామ్యంతో ?100 కోట్ల స్థాయికి విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీని ద్వారా నేయర్ల ఉత్పాదకత పెరగడంతో పాటు వారి ఆదాయం 25--30 శాతం వరకు పెరుగుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ధర్మవరం చీరలు ఇతర ప్రాంతాల పేరుతో మార్కెట్లోకి వెళ్లిన పరిస్థితిని మార్చి, ధర్మవరం సిల్క్ అనే బ్రాండ్‌ను బలోపేతం చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడం తమ లక్ష్యమన్నారు. ఇక ధర్మవరం సమగ్ర అభివృద్ధిలో భాగంగా ?70 కోట్ల వ్యయంతో రేగాటిపల్లె సమీపంలో ఆయుర్వేద మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

ఎనిమిది నెలల్లో మెగా క్లస్టర్ ఏర్పాటు చేస్తాం... మంత్రి సవితమ్మ చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నేతన్నల ఆరోగ్య రక్షణకు యూనివర్సల్ హెల్త్ పాలసీలో ప్రాధాన్యతనివ్వనున్నట్లు పేర్కొంటూ, త్వరలోనే "నేతన్న భరోసా" పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామని వెల్లడించారు. ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను సుమారు ?38 కోట్లకు పైగా నిధులతో ఏర్పాటు చేసి, ఎనిమిది నెలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ క్లస్టర్ ఏర్పాటుతో సుమారు 8 వేల మంది మహిళలకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి పాత్ర కీలకమని ప్రత్యేకంగా కొనియాడారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీ నుండి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ప్రకటిస్తూ, మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనివల్ల వారికి సంవత్సరానికి గణనీయమైన ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. చేనేత ఉత్పత్తుల విక్రయాలను పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, బజార్లు నిర్వహిస్తున్నామని, 90 శాతం సబ్సిడీపై స్టాండ్ లూమ్స్ అందజేస్తున్నామని తెలిపారు. ధర్మవరంలో చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ధర్మవరంలో ఆప్కో షోరూం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.



## చేనేత క్లస్టర్ తో పెను మార్పులు..... పరిటాల శ్రీరామ్

పట్టు కేంద్రమైన ధర్మవరంలో చేనేత క్లస్టర్ ఏర్పాటుతో పెను మార్పులు సత్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. 100 కోట్లతో క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీటివల్ల మగ్గం నేసే వారే కాదు పట్టు పోగు తీసే దగ్గర నుంచి చీరల విక్రయం వరకు అందరికీ ఈ క్లస్టర్ ఉపయోగపడుతుందన్నారు. ధర్మవరంలో ఎన్ హెచ్ డి సి కి సంబంధించి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన విన్నవించారు. నేతన్న భరోసా కింద గతంలోరూ. 24 వేల రూపాయలు ఇస్తుండగా చంద్రబాబునాయుడు రూ.25 వేలకు పెంచారని వాటిని కూడా త్వరలో అమలు చేయడం జరుగుతుందన్నారు. చేనేత కార్యదర్శి రేఖారాణి, కలెక్టర్ శ్యాం ప్రసాద్, రేగాటి మళ్ళీ మధుసూదన్ రెడ్డి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాటమయ్య, సందా రాఘవ, రాళ్లపల్లి షరీఫ్, కేశగాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయండి

**మంత్రికి వినతి పత్రం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పోతుకుంట రోడ్డులో నిర్మించిన ఆసుపత్రి భవనంలో బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేయవలసినదిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు డాక్టర్ నరసింహులు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సోనియా, పుల్లయ్య, సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం తరపున దాదాపు కోటి రూపాయలతో పాటు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి నుండి 67లక్షల రూపాయలు విలువ చేసే యంత్ర సామాగ్రిని సరఫరా చేయడం పట్ల మంత్రికి ప్రభుత్వ ఆసుపత్రి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా పోతుకుంట రోడ్డులోని నిర్మించిన ఆసుపత్రి భవనమును సంపూర్ణముగా పూర్తి చేసి, అందులో 50పడకల స్వతంత్ర కలిగిన మాత శిశు ఆసుపత్రిని ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. తదుపరి మంత్రి ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ త్వరలోనే మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## గ్రామీణులు సోదర భావంతో మెలగాలి

**- ఎస్సై మహబూబ్ అర్షద్**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల విఘాతానికి, అసాంఘిక కార్యకలాపాలకు, ఘర్షణలకు వివాదాలకు పాల్పడకుండా గ్రామీణ ప్రజలు సంయమనంతో సోదరభావంతో మెలగాలని, చట్టాలను అతిక్రమిస్తే శిక్షార్హుల అవుతారని మండల పరిధిలోని కోటిరెడ్డిపల్లి లో మంగళవారం రాత్రి నిర్వహించిన గ్రామ సభలో పట్నం ఎస్సై మహబూబ్ అర్షద్ ప్రజలకు సూచించారు. చిన్నపాటి తగాదాలు, రస్తా వివాదాలు, ఇరుగు పొరుగు వారితో ఘర్షణలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని, ఏదైనా సమస్య తల ఎత్తిన పోలీసుల సాయం తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ భారీన పడి ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు వహించాలని, ప్రభుత్వ నిర్దేశిత మత్తు పదార్థాలు, నాటు సారాతయారీ, విక్రయాలు, రవాణా వంటి వాటిలో పాల్గొన్న కఠినంగా శిక్షిస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించిన చర్యలు తప్పవన్నారు. గృహహింస, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, సైబర్ క్రైమ్ తదితరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఘనంగా ఎల్ ఆర్ జి పాఠశాల వార్షికోత్సవం

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసన్నయపల్లి పంచాయతీలో ఉన్న ఎల్ ఆర్ జి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఫాదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జేఎన్టీయూ బ్రాంచ్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ప్రసాద్ హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చిన్నారుల లో దాగి ఉన్న ప్రతిభను విద్యార్థులు ఉపాధ్యాయులు గుర్తించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని, విద్యార్థులకు చదువుతోపాటు ఆటల పోటీలు క్రీడల్లో ప్రాముఖ్యత అందించాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటల పోటీలు , సాంస్కృతిక కార్యక్రమాలు నాటకాలు, మ్యూజిక్ డాన్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులను సర్టిఫికెట్లను అందించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



### ఉపవాస దీక్ష దారులకు

## రెండు పూటలా భోజనం ఏర్పాటు



**పెనుకొండ, మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు నెలరోజులపాటు ఉపవాస దీక్షలు ఉంటూ అనంతరం చాంద్ (నెలవంక) కనిపించగానే ఈద్ ముబారక్ (రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకుంటారు. దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన దర్గా హజరత్ బాబా ఫక్రుద్దీన్ హుసేని జోహా(ర్వరిద్ స్వామి వారి ఆస్థానం నందు దర్గా వంశంపార్యపర వారసత్వ ముతవల్లి కె ఎస్ ఎస్ బి తాజ్ బాబా, ప్రస్తుత దర్గా పీఠాధిపతి కె ఎస్ ఎస్ బి నగర్ హుసేని (సలావుద్దీన్ బాబా) ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ప్రతిరోజు సేహ్రి (ఉదయం), ఇఫ్తార్ (సాయంత్రం) విందు భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు భోజనం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుండగా.. ఈ సంవత్సరం కూడా వారు కొనసాగించారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు ఎంతో పవిత్రంగా ఉంటూ ఆరాధిస్తారు. ముస్లిం సోదరులు దృష్టిలో ఉంచుకొని నెలరోజులపాటు దర్గాలో భోజనం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యఫలం అంటూ వారు పేర్కొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులు దర్గాలో ప్రార్థనలతో పాటు కల్పిస్తున్న భోజన వసతిని సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## " నందలూరులో ' హరిప్రియ ' హాల్టింగ్ మరో ఆరు మాసాలపాటు కొనసాగింపు.."

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలైన తిరుపతి–కొల్హాపూర్–తిరుపతి మధ్య తిరిగుతున్న నంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్ ప్రెస్ రైలుసర్వీసులకు ప్రస్తుతం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని ఉమ్మడి కడప జిల్లా నందలూరులో ప్రయోగాత్మకంగా కల్పించిన హాల్టింగ్/ స్టాపింగ్ ను ఈనెల 22 నుండి మరో ఆరు మాసాలపాటు కొనసాగిస్తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తదుపరి ప్రయాణీకుల డిమాండ్ మేరకు ఈ హాల్టింగ్ ను కొనసాగించాలా? వద్దా అనేది కమర్షియల్, ట్రాఫిక్ విభాగాల అధికారుల సంయుక్త నివేదికను బట్టి ఆధారపడి ఉంటుందని వారు తెలిపారు.

## 19వ తేదీ నుంచి మురడి ఉగాది బ్రహ్మోత్సవాలు

### 21న స్వామివారి రథోత్సవం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఈనెల 19వ తేదీ నుంచి 27 తేదీ వరకు ప్రతి ఏటా నిర్వహించే ఉగాది మురడి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు... 19వ తేదీన ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవతో మొదలుకొని, పంచామృత అభిషేకం, వెండి కవచలంకరణ, ఆకు పూజ, పుష్పాలంకరణ,మహా నివేదన మహా మంగళహారతి, తదితర ప్రత్యేక విశేషమైన పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రామాంజనేయులు, పవన్ తెలిపారు.. 20వ తేదీ ముత్యాల పల్లకి గ్రామ ఉత్సవం నిర్వహిస్తారు.. 21వ తేదీన శనివారం సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు.. 22వ తేదీ లంక దహనం, 27వ తేదీ శ్రీరామ్ నవమి తో ఉత్సవాలు పూర్తికానునట్లు దేవదాయశాఖ అధికారి నరసింహారెడ్డి తెలిపారు...

## చలివేంద్రాలు ఏర్పాటు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు దాహార్తిని తీర్చడానికి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, నల్లమాడ క్రాస్ నందు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం చలివేంద్రాలను తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలకు, అలాగే నల్లమాడ సర్కిల్ నందు వివిధ పనులపై వచ్చి తిరిగి వారి గ్రామాలకు సర్కిల్ మీదుగా బస్సులు ,ఆటోలలో వెళ్లే ప్రయాణికులు సందర్భంగా తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రాలను కొనసాగించడం జరుగుతుందని కార్యాలయం సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

### ధర్మవరం ముస్లిం, మైనార్టీలకు

## పరిటాల శ్రీరామ్ ఇఫ్తార్ విందు

- టీడీపీకి ముస్లిం మైనార్టీలు ఇచ్చిన సహకారాన్ని మరువలేమన్న శ్రీరామ్
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ధర్మవరం జనసేన ఇన్చార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరంలోని ముస్లిం, మైనార్టీలకు టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. అత్యంత పవిత్రమైన రంజాన్ని మాసాన్ని పురస్కరించుకుని శ్రీరామ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం రోజు ధర్మవరంలోని మదీనా మసీదులో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో శ్రీరామ్ తో పాటు ధర్మవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిలకం మధుసూదన్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మత పెద్దలు, ఉపవాస దీక్షలు ఉన్న వారితో కలిసి శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వత శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు స్వయంగా వారికి భోజనం వడ్డిస్తూ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కఠోర ఉపవాస దీక్షలు ఉంటూ సేవా కార్యక్రమాలతో ఈ మాసం అంతా గపడటం రంజాన్ అసలైన ప్రాముఖ్యత అన్నారు. ఇది మనిషిలో క్రమశిక్షణను, ఆహారం విలువను తెలియజేస్తుందన్నారు. ధర్మవరంలో మొదటి నుంచి ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. తాను ధర్మవరంకి వచ్చినప్పటినుంచి వెంట నడుస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల పక్షపాతిగా పని చేస్తున్నారన్నారు. గతంలో ఇమామ్, మౌజన్లకు పెండింగ్ లో ఉన్న రూ.90కోట్ల వేతనాల్ని ఒకసారి విడుదల చేశారన్నారు. ఇప్పుడు మరోసారి 6నెలల వేతనాన్ని రంజాన్ పండుగకు మూడు రోజుల ముందే విడుదల చేశారన్నారు. మొత్తం రూ.45కోట్ల రూపాయలు వారికి పండుగ వేళ అందుతోందన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో రద్దు చేసిన అనేక పథకాల్ని మళ్లీ పునరుద్ధరిస్తున్నారని శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి లు తెలిపారు.





## ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధి

### జిల్లా బీజేపీ అధ్యక్షులు జిఎం శేఖర్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పంచాయితీ పరిధిలోని గుమ్మయ్యగారి పల్లి వద్ద గల రంగమహల్ నందు మంగళవారం పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా మండల ప్రశిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రపంచలో ఆతి పెద్ద పార్టీ గా ఉన్న సందర్భంలో బిజెపి బాధ్యతా యుతంగా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం సర్వ జనుల సంక్షేమమే దిశగా పనిచేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ చౌక బారు రాజకీయాలు చేస్తూ వస్తున్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు అదే విధంగా ఈ కార్యమానికి వక్తలుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేందర్, మేడికుర్తి హరి, కే భారతి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రశిక్షణ మహా అభియాన్ జిల్లా కోయి ఇన్చార్జ్ మేదర శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ముంతాజ్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటాచలం, జిల్లా ప్రధాన కార్యదర్శి కాజల్, హరీష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజ్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు భజంతి శంకర్, కాటేపల్లి అశ్వత, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, పార్వతి, శాంతమ్మ, బిజెపి, క్రియాశీల సభ్యులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీటీడీ చైర్మన్‌పై వైసిపి నాయకులు మండిపాటు

–ఆయన రాజీనామా డిమాండ్

–అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సీపీ నాయకులు నిరసన



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సీపీ నాయకులు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర మైన తిరుమల తిరు పతి దేవస్థానం చైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తి అనుచిత వ్యవహారాలకు పాల్పడటం దుర్మార్గమని మండి పడ్డారు. ఇలాంటి వ్యక్తులను కొనసాగించడం కూటమి ప్రభుత్వానికి తగదని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే తిరుమల లడ్డూ అంశంలోనూ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ విషయం పై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇక తిరుపతిలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై దాడులు చేసి, అనంతరం అక్రమ కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎంపీటీసీలు హిమదర్ రెడ్డి, రమణ, ప్రభాకర్ రెడ్డి, మాధవరెడ్డి, లక్ష్మిరెడ్డి, బీఎస్ నిజాం, అబ్దుల్ రసూల్, భయ్యారెడ్డి, అమీర్, పూల శంకర్, ఇక్బాల్, నరసింహ రెడ్డి, కడపల మాధవ రెడ్డి, హరినాథ్ రెడ్డి, సూర్యనారాయణ, చంద్ర మోహన్, నరేంద్ర, విశ్వనాథ్ రెడ్డి, చెరుకూరి మధు, భాను ప్రకాష్, మహదేవ్ రెడ్డి, రాజారెడ్డి, వార్డు సభ్యులు బాబ్జాన్, శ్రీనివాసులు, శివరామిరెడ్డి, కుమార్, లోకేశ్వర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రకాష్, అంజి నాగరాజు,కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోతుకపల్లి 21వ వార్డు ఎస్ సి కాలనీలో మురికి కాలువల నిర్మాణానికి భూమి పూజ



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:-** హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మోతుక పల్లి 21వ వార్డు ఎస్ సి కాలనీలో మురికి కాలువల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్ కుమార్, వార్డు ఇన్‌చార్జ్ చంద్రమోహన్ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాఘవేంద్రలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్, హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన ఎస్ సి సబ్‌ప్లాన్‌లో కొత్త కాలువల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా వార్డుల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇకపై తొలగిపోతాయని, బాలయ్య హిందూపురం రూపురేఖలను మార్చి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని, రాష్ట్రంలోనే హిందూపురం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శంకర్, బూత్ ఇన్‌చార్జీ రామిరెడ్డి, రాజు, కన్నయ్య, గోపాల్ రెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించండి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు వినతి పత్రం అందజేసింది. మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ బృందం కలెక్టర్ ను కలసి పలు విషయాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసింది. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు సవరించడానికి వెంటనే పే కమిషన్ నియమించాలని, పిఆర్సి అమలు అయ్యేవరకు ఉద్యోగులకు కనీసం 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల సంపాదిత సెలవు బకాయిలను విడుదల చేయాలని, తమ అవసరాల కోసం దరఖాస్తు చేసిన పిఎఫ్ లోన్ లను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లీలా ఇంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స ద్వారా చితికిపోయిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్

### – పరిటాల శ్రీరామ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రమాదాలు, దీర్ఘకాల వ్యాధులకు గురై ఆర్థిక భారం మోస్తూ వైద్య సేవలు అందుకున్న నిరుపేదలకు కొద్దిపాటి ఊరట కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. పేదరికం వైద్య సాయానికి అడ్డు కాకూడదని ఆలోచనతోనూ, ప్రతి ఒక్కరికి వైద్యసాయం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. చికిత్స ద్వారా ఆర్థికంగా చితికిపోయి అప్పుల ఊబిలో నిరుపేదలు ఇబ్బందులు పడకూడదని ఆలోచన తో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అందిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. అనంతరం ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు మంజూరైన లబ్ధిదారులు మండల పరిధి లోని బండ్లపల్లి కి చెందిన శివయ్యకు రూ.26,084లు, ముదిగుబ్బ చెందిన లక్ష్మీదేవికి రూ. 35వేలు, సంకేపల్లికి చెందిన నారాయణ స్వామికి రూ. 28,600లు, బూదనంపల్లి కి చెందిన శివలక్ష్మి దేవికి రూ.55 వేలు మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్ కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కష్టాలు ఇంచార్జ్ మనోహర్, చంద్ర, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 24న ఆర్డిఓ కార్యాలయాల ఎదుట ధర్నాలను జయప్రదం చేయండి

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని.. డిమాండ్ చేస్తూ ఈనెల 24న ఆర్డిఓ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు.. తాము అధికారంలోకి వస్తే.. పేద ప్రజలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించి ఎన్నికలు పూర్తయి రెండు సంవత్సరాల కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చీమ కుట్టనట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు..సిపిఐ డిమాండుగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు..గతంలో టిడ్కో లబ్ధిదారులు ప్రజల చేత రాష్ట్ర ప్రభుత్వాలు డీడీలు చెల్లించుకుని.. దాదాపు 80 శాతం నిర్మాణం పూర్తయినప్పటికీ రెండు ప్రభుత్వాల కొట్లాటాల మధ్య పేద ప్రజలకు టిట్కో ఇల్లు నేటికీ అందుబాటులోకి రాలేదని మండిపడ్డారు. టిడ్కో ఇల్లు నిర్మాణం పూర్తయినప్పటికీ వాటిని పేద ప్రజలకు డీడీలు చెల్లించిన.. వారికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఇప్పుడు అవి పాతబడి కోల్పోయే స్థితికి ఉన్నాయన్నారు.. ఎవరైతే టిడ్కో ఇల్లా కోసం డీడీలు చెల్లించారో వారికి తక్షణమే టిడ్కో ఇల్లు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని ఎందుకంటే అనంత కరవు జిల్లాలో అధిక సంఖ్యలో పేదరికంతో పేదలు, బడుగు, బలహీను వర్గాలు బాడుగ ఇంట్లో ఉండి ఇంటి అద్దె చెల్లించలేక పోతున్నారని కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని, అర్హులైనవారికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, పట్టణాల్లో, గ్రామాల్లో దళితవాడల్లో శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సహాయ కార్యదర్శిలు మల్లికార్జున, రాజారెడ్డి ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు, రామక్రిష్ణ, కేశవరెడ్డి ,గోపాల్, టి నారాయణస్వామి, పద్మావతి , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

### – సమీక్ష సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్, వివిధ కీలక శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం అభివృద్ధి దిశగా ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీ ట్రాన్స్కో, ఇరిగేషన్, హెచ్ఎల్‌సీ, హెచ్ఎన్ఎస్ఎస్ వంటి కీలక శాఖల అధికారుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి లోతైన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతులను పునరుద్ధరించడం, కొత్త ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేయడం తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ ఉండదని, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ కేంద్రాల వరకు నాణ్యమైన రోడ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నేషనల్ హైవేస్ మరియు ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ అందించేందుకు ఏపీ ఎస్పీడీసీఎల్ మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాను ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఇరిగేషన్ రంగంపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తూ... హెచ్ఎల్‌సీ, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల పునరుద్ధరణ, మరమ్మత్తులు, నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే విషయంలో వెనుకాడబోమని హెచ్చరించారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు, సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపడమే తన పరిపాలనా ధోరణి అని పేర్కొన్నారు.



## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం ద్వారా అమలైన ఉపాధి పనులు, అభివృద్ధి పనులపై 18వ సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పిడి సలీం భాష ముఖ్యఅతిథిగా హాజరై గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధులు ఖర్చు, చేపట్టిన పనులను రికార్డులను పరిశీలించారు. మొత్తం రూ.19,04,35,499లు ఖర్చు పెట్టగా, 2,399 పనులు కల్పించినట్లు రికార్డుల్లో ద్వారా తేల్చారు. ఈ మొత్తంలో రూ.7,65,09,387 వేతనాలకు పోగా, మెటీరియల్ రూపంలో రూ.11,34,25,92 ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు. అయితే మొత్తం పనులలో రూ. 89,861ను రికవరీ చేయాలని సామాజిక తనిఖీలో... జిల్లా అధికారులు.. మండల అధికారులు ఆదేశించారు. ఈ ఉపాధి హామీ జిల్లా అధికారులు, ఎంపీడీవో దివాకర్, ఏపీవో నాంచారమ్మ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు సీజ్ చేసిన అధికారులు..




**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణ సరిహద్దున కల చిత్రావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా అధికారులు వాహనాలను సీజ్ చేశారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా నదీ పరివాహక ప్రాంతం నుంచి భారీ ఎత్తున ఇసుక తరలిపోతుండగా అధికారులు దాడులు నిర్వహించి ఒక హిటాచి యంత్రంతోపాటు రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, భూగర్భ శాఖ ఏడి అమీర్ భాష, రాయల్టీ ఇన్స్పెక్టర్ షేక్ ఖాజావలి, మైనర్ ఇరిగేషన్, పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. గత కొంతకాలం నుంచి వ్యాపారులతో పాటు పలువురు ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా, అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డిఓ హెచ్చరించారు.

## జామియా మసీదు నూతన అభివృద్ధి కమిటీ ఎంపిక

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : మంగళవారం స్థానిక జమాత్ ఆధ్వర్యంలో జామియా మసీదు నూతన అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కుటాగుళ్ల హైదర్ వలీ, సభ్యులుగా సయ్యద్ బాబా, నిసార్, అహమ్మద్, రెడ్డప్ప, ఆయు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మూడు సంవత్సరాల తమ పదవీ కాలంలో జామియా మసీదు అభివృద్ధికి, స్థానిక ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి




**రాప్తాడు మేజర్ న్యూస్** : పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించి గ్యాస్ బుకింగ్ చేసుకున్న అందరూ లబ్ధిదారులకు వెంటనే గ్యాస్ సిలిండర్లు అందించాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ కూడా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి శారద మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పడిన అదనపు భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాల తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా గోవర్ధన్




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : మంగళవారం సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న ఆధ్వర్యంలో మండల ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్షునిగా గోవర్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా గోవర్ధన్, కార్యదర్శిగా తౌహీద్ భాషా, మరో పది మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 15 మంది ఎస్ఎఫ్ఐ సభ్యత్వం స్వీకరించారు.

## మిట్టమీద పల్లిలో రైతన్న మీకోసం...



**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:-** రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు వీరయ్య , జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య మంగళవారం కిరికెర పంచాయతీ మిట్టమీదపల్లి గ్రామంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి రైతన్న మీకోసం కార్యక్రమం ఐదు విధానాలు గురించి అవగాహన కల్పించారు.నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు ,అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు విధానాల గురించి మరియు వ్యవసాయ, అనుబంధ శాఖలలో జరుగుతున్న కార్యక్రమాలు కూడా వివరించారు.అంతే కాకుండా ముఖ్యంగా అన్నదాత సుఖీభవ ,పీఎం కిసాన్, ఏపీఎఐఎంఎస్ యాప్ ఉపయోగాలు, ప్రకృతి వ్యవసాయం , ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు పంటల సాగు వివరాలు మీద రైతులకి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ రాము, పిఎసిఎస్ చైర్మన్ శంకరప్ప, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్ ,ఉద్యాన అధికారి మహేష్ నాయక్ ,పట్టు పరిశ్రమ అధికారి ఆదిశేషు, బొజ్జప్ప, నవ్య , రైతు సోదరులు పాల్గొన్నారు.

### అందుల క్రికెట్ కెప్టెన్ టిసి దీపికకు

## పట్టా పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### స్పెషల్ డ్రైవ్ లో భాగంగా రోడ్డు పనులు పరిశీలన

### ఆరు మాసాలలోపు దీపిక ఇంటిని సొంత నిధులతో పూర్తి చేస్తా



**అమరాపురం మేజర్ న్యూస్ మార్చి 17:** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో అందుల క్రికెట్ విజేత అయినటువంటి కెప్టెన్ టి సి దీపికకు ఇంటి పట్టను పంపిణీ చేసి ఆరుమాసాలలోపు ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ఇంటి తాళాన్ని చేతికి ఇస్తానని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హామీ ఇచ్చారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ పేరుతో ద్విచక్ర వాహనం సొంతంగా నడుపుకుంటూ సమస్యలు ఉన్నచోట పరిష్కారం చేసుకుంటూ సుడిగాలి పర్యటన చేస్తున్నటువంటి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విషయము విధితమే. అందులో భాగంగానే గుడిబండ మండలం తర్వాత అమరాపురం మండల పరిధిలోని గునేహళ్లి నుంచి తంబాలహట్టికి వెళ్లే రోడ్డు పనులను పరిశీలించి అనంతరం టి సి దీపిక స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వక కలిసి ఆమెని తన ద్విచక్ర వాహనంలో ఎక్కించుకొని హేమావతి గ్రామంలో ఇంటి స్థలానికి తీసుకువచ్చి ఇంటి పట్టను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ ముందరన్నటువంటి స్థలం ను కూడా అమ్మేలాగా ఉంటే చూడండి కొనుక్కొని దీపికకు అందిద్దామని నాయకులకు తెలియజేశారు. తర్వాత ఆరు మాసాలలోపు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసి దీపిక చేతికి తాళం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే మద్దనకుంట, ఆలద పల్లి, కనకనపల్లి, ఆరోపల్లి తండాలో నిటి సమస్యను పరిష్కరించడానికి వెళ్లారు. ఈ సందర్భంగా కెప్టెన్ టీ సి దీపిక మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉంది అని ఆమె పేర్కొన్నారు. ప్రపంచ కప్ అనంతరం ఈ ప్రాంత ప్రజలు నన్ను ఆదరించినటువంటి విధానం దీనితోపాటు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాపై ప్రత్యేక చొరవ తీసుకొని ఘనంగా విజయోత్సవ ర్యాలీ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా నేడు ఇల్లు స్థలాలను కేటాగించి ఇల్లు కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఆర్ఐ విన్సెంట్ పాల్, ఎంపీడీవో రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండల కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ కో కన్వీనర్ కృష్ణమూర్తి, జై కుమార్, రామచంద్రప్ప, తిప్పజ్జ, మద్దనకుంట రఘు, మాజీ డీలర్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, నాయకులు నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.





## మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం

# పెద్దపేట



-2500 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

-ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మంత్రి సవిత



**పెనుకొండ, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదు కుంటోందని మంత్రి సవితమ్మ తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా పెను కొండలోని పార్టీ కార్యా లయంలో 2500 మంది ముస్లిం సోదర సోదరీమణులకు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా "రంజాన్ తోఫా" పంపిణీ చేశారు. అదేవిధంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు.మంత్రి సవిత మాట్లాడుతూ, గత 7 సంవత్సరాలుగా పెనుకొండ పట్టణంలో రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతిఏడాది ఇఫ్తార్ విందును కూడానిర్వహిస్తున్నామని చెప్పారు. అదే విదంగా పెనుకొండ లో కబరాస్తాన్ తో పాటు షాదీ మహల్ ని కూడా అభివృద్ధి చేశామన్నారు. రంజా న్ ముస్లింలకు అత్యంత పవిత్రమై నది. ఈ మాసంలో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు. ప్రార్థనలు, ఖురాన్ పఠనం, దానధర్మాలు చేస్తారు. రంజాన్ మాసం కేవలం ఉపవాసానికి మాత్రమే పరిమితం కాకుండా, మనోవి కాసం, సహనశక్తి, ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుంది. అల్లా క్షమాగుణశీలి, కరుణామయుడు. ఈ మాసంలో చేసిన ప్రార్థనలు, మంచి పనులు విశేష ఫలి తాలను ఇస్తాయని విశ్వాసం. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తోంది. ముస్లింల ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. అమరా వతిలో హజ్ హౌస్ నిర్మాణం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇమామ్‌లకు రూ.5,000, మౌజామ్ లకు రూ.10,000 చొప్పున గౌరవ వేతనాలు అందిస్తు న్నారు. హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం, మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టు యంత్రాల పంపిణీ, ఉపాధి కల్పన, మసీదుల నిర్వహణ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడు తోందని మంత్రి సవిత తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి జిల్లాలో ఇఫ్తార్ విందుల కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిం చిందని చెప్పారు. రంజాన్ మాసం సేవాభావం, పరస్పర సహకారం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి ఇంటిలో శాంతి, సంతోషం, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో రాష్ట్ర ప్రభు త్వం ముస్లిం మైనార్టీ ల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. విద్య, ఉపాధి అవకాశాలు, మత పెద్దలకు గౌరవ వేతనాలు వంటి పథకాల ద్వారా ముస్లిం సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఇమామ్‌లు, ముయజ్జిన్‌ల గౌరవ వేతనాల కోసం రూ.45 కోట్లను విడుదల చేయాలని ముఖ్య మంత్రి ఇటీవల ఇఫ్తార్ విందులో ప్రకటించి, వెంటనే నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఇది ముస్లిం మైనార్టీల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శ నమని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదా రులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికలో
# కంపచెట్లు తొలగింపు..

**హిందూపురం రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవా స్ఫూర్తితో హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు ఎస్. సడ్లపల్లి గ్రామంలో స్మశాన వాటికలో స్వర్గస్తులైన తమ పెద్దలను స్మరించుకుంటూ ఉగాది మరియు శ్రీరామనవమి పండుగలకు పూజలు చేసుకోవడానికి కంప చెట్లు ఎక్కువగా పెరగడంతో వార్డు కౌన్సిలర్ ఆర్.సునీత వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్మశాన వాటిక మొత్తం శుభ్రం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు, కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డికు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ లింగారెడ్డి, నారాయణప్ప,బసప్ప, వెంకటనారాయణప్ప, శబరీష్ రెడ్డి,నితిన్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, ప్రణయ్ రెడ్డి,జస్వంత్ రెడ్డి, శ్రీనాథ్, ప్రశాంత్ రెడ్డి,వెంకటేష్ రెడ్డి. అశ్వత్ రెడ్డి,ఇంద్ర శేఖర్ రెడ్డి,బీసీ శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూలీకి వెళ్లి
# ప్రమాదానికి గురైన హరీష్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎనములవారిపల్లి చెందిన హరీష్ అనే యువకుడు చింత చెట్టు ఎక్కి చింత కాయలు కోస్తుండగా అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉంది. మంగళవారం ఉదయం కేశవరాజు అనే రైతుకు చెందిన చింత తోపులో కాయలుకోయడానికి వెళ్లాడు. కాయలు కోస్తుండగా చెట్టు పైనుంచి అదుపుతప్పి కింద పడడంతో తలకు, చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యా యని, చికిత్స నిమిత్తం కదిరికి తరలించినట్లు బాధితులు తెలిపారు.



## తల్లి మందలించినందుకు
# మనస్థాపంతో కూతురు మృతి

పదో తరగతి విద్యార్థిని మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడింది
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం
– ఎస్ఐ లోకేష్

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీకి చెందిన మైథిలి అనే బాలిక మాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై లోకేష్ పేర్కొన్నారు. ఎస్ఐ లోకేష్ వివరాలు ఇలా ఉన్నాయి. కంబదూర్ మండల కేంద్రంలోని గుండ్లపల్లి కాలానికి చెందిన మైత్రి స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతుండగా, పరీక్షా సమయంలో సమయాన్ని వృధా చేసి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాలిక తల్లి మైథిలి అనే విద్యార్థిని మందలించడంతో, మనస్థాపానికి గురైన మైథిలి అనే విద్యార్థిని విషపు గుళికలు సేవించి అపస్మారక స్థితిలో ఉండటంతో అనంతపురంలోని మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అయితే మైథిలి అనే యువతి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై లోకేష్ మంగళవారం మీడియాకు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.



## ధర్మవరం ముస్లిం, మైనార్టీలకు
## పరిటాల శ్రీరామ్
# ఇఫ్తార్ విందు



మదీనా మసీదులో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమం
రంజాన్ కి 3రోజుల ముందే ఇమామ్, మౌజన్లకు రూ.45కోట్లు విడుదల చేశారన్న శ్రీరామ్
శ్రీరామ్ తో పాటు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ధర్మవరం జనసేన ఇన్చార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం రూరల్ మార్చి17 మేజర్ న్యూస్: ధర్మవరంలోని ముస్లిం, మైనార్టీలకు టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. అత్యంత పవిత్రమైన రంజాన్ని మాసాన్ని పురస్కరించుకుని శ్రీరామ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం రోజు ధర్మవరంలోని మదీనా మసీదులో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో శ్రీరామ్ తో పాటు ధర్మవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిలకం మధుసూదన్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మత పెద్దలు, ఉపవాస దీక్షలు ఉన్న వారితో కలిసి శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వత శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు స్వయంగా వారికి భోజనం వడ్డిస్తూ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కఠోర ఉపవాస దీక్షలు ఉంటూ సేవా కార్యక్రమాలతో ఈ మాసం అంతా గపడటం రంజాన్ అసలైన ప్రాముఖ్యత అన్నారు. ఇది మనిషిలో క్రమశిక్షణను, ఆహారం విలువను తెలియజేస్తుందన్నారు. ధర్మవరంలో మొదటి నుంచి ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. తాను ధర్మవరంకి వచ్చినప్పటినుంచి వెంట నడుస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల పక్షపాతిగా పని చేస్తున్నారన్నారు. గతంలో ఇమామ్, మౌజన్లకు పెండింగ్ లో ఉన్న రూ.90కోట్ల వేతనాల్ని ఒకసారి విడుదల చేశారన్నారు. ఇప్పుడు మరోసారి 6నెలల వేతనాన్ని రంజాన్ పండుగకు మూడు రోజుల ముందే విడుదల చేశారన్నారు. మొత్తం రూ.45కోట్ల రూపాయలు వారికి పండుగ వేళ అందుతోందన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో రద్దు చేసిన అనేక పథకాల్ని మళ్లీ పునరుద్ధరిస్తున్నారని శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి లు తెలిపారు..

# సాధారణ సర్వసభ్య సమావేశం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల పరిషత్ కార్యలయపు సమావేశపు భవనం నందు ఎంపీపీ కురుబ లక్ష్మి దేవమ్మ అధ్యక్షతన మంగళవారం సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిడిఓ సూర్యనారాయణ సబాధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి పలు శాఖలకు చెందిన అధికారులు హాజరు కాగా, విద్యుత్ శాఖ కు చెందిన ఏఈ హాజరు కాకపోవడంతో సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ మండలంలో రీ సర్వే చేసిన గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశామని తెలియజేశారు. రీ సర్వే చేయని గ్రామాలలోని భూములను డిసెంబర్ నెలాఖరి లోగా సర్వే పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రధానంగా గ్యాస్ సిలిండర్ కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఏజెన్సీ వారిని అప్రమత్తం చేస్తున్నామని సభకు వివరించారు. అదేవిధంగా గ్రీవెన్స్ డే లో వచ్చిన అర్జీలను ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయిలో విచారించి, తన పరిధి వరకు పరిష్కార దిశగా కృషి చేస్తున్నానని వివరించారు. తన పరిధికి మించి ఉంటే, ఆ సమస్యకు తగ్గట్టుగా ఆ స్థాయి అధికారికి నివేదించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి, ఇసుక కోసం మండల కమిటీని ఏర్పాటు చేయాలని జెడ్పీటీసీ గుడ్డెళ్ళ నాగరాజు సభ దృష్టికి తేగా, అందుకు స్పందించిన తహసీల్దార్ బాలకిషన్ సమాధానం ఇస్తూ ఇండ్ల కోసం, పబ్లిక్ భవనాల కోసం ఇసుకను తరలించుకోవచ్చని, ఐతే పొరుగు రాష్ట్రాలకు తరలిస్తే, ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయ, విద్య, వైద్య, ఉద్యాన వన, తాగునీరు, ఉపాధి హామీ, హౌసింగ్, వెలుగు తదితర శాఖలకు చెందిన అధికారులు మాట్లాడుతూ ఆయా శాఖల తరుపున అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్ లు పాల్గొని గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలపై చర్చించారు.



## రఘు సైనిక్
## స్కూల్ విద్యార్థులు
# నవోదయ
# పాఠశాలకు ఎంపిక




అనంతపురం విద్య మేజర్ న్యూస్: రఘు సైనిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు నవోదయ పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక కావడం గర్వకారణం. 2025 డిసెంబర్ 13న నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో మా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో కె. హితేష్, ఎం.డి. అనీస్, బొమ్మలపాడు ధాన్వి శ్రీ, ఎస్. కేదార్ రాజ్, ఎం. భాంధవి ప్రియదర్శిని, భీమిరెడ్డి యషింద్రాజ్, జతిన్ మొదటి జాబితాలో ఎంపికయ్యారు. ఇందులో ముఖ్యంగా భీమిరెడ్డి యషింద్రాజ్ మొత్తం రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించడం ప్రత్యేక గౌరవకరం. ఈ విజయంపై రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు రఘు, గురుప్రసాద్, లోకేష్ విద్యార్థులు, బోధన సిబ్బందిని అభినందించారు. విజయంతో రఘు సైనిక్ స్కూల్ మరోసారి తన ప్రతిభను నిరూపించుకుంది.



## వ్యాపార అవకాశాలపై అవగాహన

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, విశాఖపట్నం విభాగం ఆధ్వర్యంలో, ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), అనంతపురంలో విద్యార్థుల్లో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఒక వ్యాపారావకాశాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఉప ప్రిన్సిపాల్ డా.సహదేవుడు అధ్యక్షత వహించి, ప్రస్తుత పోటీ ప్రపంచంలో వ్యాపార రంగం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, కొత్త ఆలోచనలు, వ్యాపార సృష్టి వైపు దృష్టి సారించాలని సూచించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డా. విష్ణు ప్రకాశ్, సి.ఇ.ఆర్.ఏ వ్యాపారవేత్త ఎస్.కె.స్వామి తన అనుభవాలను పంచుకున్నారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అనంతపురం మేనేజర్ నవనీత్, డా. అహ్మద్, డా. నాగభూషణ, డా.శ్రీనివాస్, డా. శర్మిల రామయ్య, డా. రామచంద్ర, అశోక్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కౌన్సిలర్ల వీడ్కోలు సభ...

- సభలో మున్సిపల్ చైర్మన్ జేసీ కన్నీటి పర్యంతం..
- 2027 లో ప్రపంచపటంలో తాడిపత్రి నిలవాలన్నదే నా లక్ష్యం...!
- అభివృద్ధి కావాలంటే జెసి మద్దతుదారులను గెలిపించండి..
- డబ్బు కావాలంటే మీ ఓటు మీ ఇష్టం..
- పట్టణ ప్రజలకు జేసి సూచన..




**తాడిపత్రి,మేజర్ న్యూస్:** మున్సిపల్ పాలకమండలి పదవీకాలం మంగళవారం ముగింపుతో తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరయ్యారు. ఈ సభలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కన్నీటి పర్వతమయ్యారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ అభివృద్ధి కోసం నిత్యం కృషి చేసిన మున్సిపల్ అధికారులకు, కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపల్ రూ. 2,026 కోట్లు ఆస్తులు ఉన్నట్లు రికార్డు చూపిస్తూ వివరాలు వెల్లడించారు. 2027లో ప్రపంచ పటంలో తాడిపత్రి నిలవాలన్నదే నా లక్ష్యం అన్నారు. తాడిపత్రి అభివృద్ధి కావాలంటే జేసి మద్దతుదారులను గెలిపించాలని, డబ్బు కావాలంటే మీ ఓటు మీ ఇష్టం అని పట్టణ నిర్ణయించుకోవాలని జేసీసూచించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాడిపత్రి అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అడుగుజాడల్లో నడవడం జరిగిందన్నారు. అభివృద్ధి ఒక జిసి ఫ్యామిలీతోనే సాధ్యమని అన్నారు.అలాగే మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. సాధారణ గృహిణిగా ఉన్న మాకు కౌన్సిలర్ల స్థానం కల్పించి రాష్ట్రానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు జేసీ అని అన్నారు. మాపై ఎన్ని అక్రమ కేసులు బనాయించిన తాడిపత్రి అభివృద్ధి కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని జేసీ ప్రభాకర్ రెడ్డి అండతో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.